ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాల నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాల విషేశనతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దిన పత్రిక
అక్షరం తెలుగు దిన పత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Editor&Publisher: 9391690609, office: 7893003409
Email:aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 20 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 274 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు రాష్ట్రపతి పర్యటన



2లో..

### రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా

# ఢిల్లీలో తెలంగాణ భవన్




## సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా తెలంగాణ భవన్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. న్యూ ఢిల్లీలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భవన్, రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఉమ్మడి ఆస్తుల విభజనపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. న్యూఢిల్లీలోని తన నివాసంలో ఈ అంశంపై తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, భవన్ ఓఎస్డీ సంజయ్ జాజుతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. భవన్ మొత్తం విస్తీర్ణం ఎంత..? అందులో ఉన్న భవనాలు, వాటిస్థితి, అందులో తెలంగాణ వాటా వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఉమ్మడిగా 19.781 ఎకరాల భూమి ఉందని అధికారులు తెలిపారు. ఇందులో ఉమ్మడి భవన్ పరిధిలోని 8.781 ఎకరాల్లో శబరి బ్లాక్, అంతర్గత రోడ్లు, గోదావరి బ్లాక్, 3.359 ఎకరాల్లో ఓల్డ్ నర్సింగ్ హాస్టల్, 7.641 ఎకరాల్లో పటౌడి హౌస్ ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ వాటా కింద ఎంత భూమి వస్తుందని సీఎం ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మన రాష్ట్రం తెలంగాణకు 8.245 ఎకరాల భూమి వస్తుందని, ఏపీకి 11.536 ఎకరాలు (41.68:58.32 నిష్పత్తిలో) వెళ్తుందని అధికారులు సీఎంకు వివరించారు.

మిగతా 2 లో..

### హామీలు అమలు చేయకపోతే.. కాంగ్రెస్‌కు

# కౌంట్‌డౌన్ గ్యారెంటీ

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. గ్యారెంటీలను గాలికొదిలేసి.. శ్వేతపత్రాలతో గారడీ చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. ప్రచారంలో హామీలను ఊదరగొట్టి.. అధికారంలోకి రాగానే మభ్యపెడతారా..? కుంటిసాకులతో పథకాలకు పాతరేస్తారా..? అని ట్విట్టర్ ( ఎక్స్ ) వేదికగా ప్రశ్నించారు. ఏరు దాటినంక తెప్ప తగలెయ్యడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నరా అని మండిపడ్డారు. గద్దెనెక్కినంక వాగ్దానాలను గంగలో కలపడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నరా..? అని ప్రశ్నించారు. శ్వేత పత్రాల తమాషాలు.. పవర్ పాయింట్ షోలు దేనికోసమని నిలదీశారు. అప్పుడు అరచేతిలో వైకుంఠం చూపించి అధికార పీఠం దక్కగానే.. మొండిచేయి చూపించడానికి తొండి వేషాలు వేస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తొమ్మిదిన్నరేళ్ల తమ ప్రగతి ప్రస్థానం.. తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకం అని కేటీఆర్ తెలిపారు. శాసనసభకు సమర్పించిన బడ్జెట్ పత్రాలన్నీ ఆస్తులు.. అప్పులు.. ఆదాయ వ్యయాల శ్వేత పత్రాలే కదా అని అన్నారు.

మిగతా 2 లో..



### రాష్ట్రంలో 20 మంది

# ఐపీఎస్‌ల బదిలీ..

డీజీపీగా రవి గుప్తాకు పూర్తిస్థాయి బాధ్యతలు..




2లో..

### మరో 49 మంది

# ఎంపీలపై వేటు

రికార్డు స్థాయిలో 141 మందిపై సస్పెన్షన్!



2లో..

తప్పు చేయకపోతే ఎందుకు

## పారిపోతున్నారు ?

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పొన్నం ప్రభాకర్ ఫైర్



2లో..

### కేరళను కలవరపెడుతున్న

# కరోనా వైరస్..

## ఈ కొత్త వేరియంట్ ప్రాణాంతకమైనదా?



**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

చాలారోజుల తర్వాత కరోనావైరస్ మళ్లీ విజృంభిస్తోంది. కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా కేరళలో ఈ వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఈ వారం రోజుల్లోనే అక్కడ కొవిడ్-19 కేసులు 277 శాతం పెరగడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. కేరళలో గత వారం 111 యాక్టివ్ కేసులు ఉండగా.. వాటి సంఖ్య ఒక్కసారిగా 1,634కు చేరింది. వీటిలో జేఎన్.1 అనే కొత్త వేరియంట్ బయటపడటం మరింత బెంబేలెత్తిస్తోంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఈ క్రమంలో వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది.

అమెరికాలో మొదలై..

జేఎన్.1 వేరియంట్ తొలి కేసు అమెరికాలో వెలుగుచూసింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఇది బయటపడింది. ఒమిక్రాన్ రకంలోని పిరోలా వేరియంట్ (బీఏ.2.86) నుంచి ఇది రూపాంతరం చెందింది. బీఏ.2.86లోని స్పైక్ ప్రోటీన్‌తో పోలిస్తే ఈ వేరియంట్‌లో ఒక్క మ్యుటేషన్ అదనంగా కనిపించింది.. బీఏ.2.86 ప్రోటీన్‌లో 20 మ్యుటేషన్‌లు ఉండగా.. ఈ కొత్త వేరియంట్‌లో 21 మ్యుటేషన్‌లు ఉన్నాయి. అందువల్ల దీని లక్షణాలు కూడా దాదాపు

మిగతా 2 లో..

### న్యూ ఇయర్ వేడుకలపై

# ఆంక్షలు..

ఈ రూల్స్ తప్పక పాటించాల్సిందే: హైదరాబాద్ సీపీ



2లో..

### క్రూరమృగాల దాడిలో

# మరణిస్తే 10 లక్షలు..

పరిహారం పెంచిన అటవీ పర్యావరణ శాఖ



2లో..

## కేరళను కలవరపెడుతున్న
# కరోనా వైరస్..

ఒకేలా ఉన్నాయి. అయితే ఒక మ్యుటేషన్ అదనంగా ఉండటం వల్ల ఈ కొత్త వేరియంట్ వ్యాప్తి చాలా వేగంగా ఉందని అమెరికాలోని నేషనల్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 15 నుంచి 29 శాతం వరకు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. అమెరికాలో మొదలైన ఈ వేరియంట్ ఇప్పుడు 38 దేశాలకు వ్యాపించింది. చైనాలో డిసెంబర్ 15న 7 కేసులు గుర్తించారు. తాజాగా భారత్‌లోనూ ఈ కేసులు బయటపడ్డాయి.

భారత్‌లో ఇలా వెలుగులోకి..భారత్‌లో తొలి కేసు కేరళలో బయటపడింది. తిరువనంతపురం కారకుళంలోని 79 ఏండ్ల వృద్ధురాలికి ఆర్టీపీసీఆర్ పరీక్ష నిర్వహించినప్పుడు జేఎన్.1 వేరియంట్ ఆనవాళు బయటపడ్డాయి. ఇంతలోనే ఆ పేషెంట్ మరణించడంతో ఈ వేరియంట్‌పై రకరకాల ఆందోళనలు మొదలయ్యాయి. దీనిపై వైద్యులు వివరణ ఇచ్చారు. సదరు రోగికి జేఎన్.1 వేరియంట్ సోకింది.. కానీ ఆమె మరణానికి అదే కారణం కాదని వెల్లడించారు. అంతకుముందు నుంచి ఆమె కిడ్నీ, ఇతరత్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నదని.. వాటి కారణంగానే ఆమె మరణించిందని ప్రకటించారు.

లక్షణాలు :జ్వరం, జలుబు, ముక్కుకారడం, తలనొప్పి, ఒంటి నొప్పులు, నీరసం, కళ్లు ఎర్రబడటం, కడుపులో నొప్పి, కొందరిలో శ్వాస సమస్యలు.ఈ కొత్త వేరియంట్ లక్షణాలు కనిపించడానికి నాలుగు నుంచి ఐదు రోజుల సమయం పడుతున్నది. గతంలో వ్యాక్సిన్ వేసుకున్న వాళ్లకు కూడా ఈ వేరియంట్ సోకుతుందని గురుగ్రామ్ సీకే బిర్లా ఆస్పత్రి వైద్యుడు తుషార్ తయాల్ వెల్లడించారు. అయితే ఇది అంత ప్రమాదకరమైనది కాదని.. వ్యాక్సిన్‌లకు లొంగే రకమే అని స్పష్టం చేశారు. కాకపోతే చలికాలంపైగా, పండుగల సీజన్ కావడంతో ఈ వేరియంట్ నియంత్రణ కష్టతరం కావచ్చని పలువురు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొవిడ్-19 సోకిన వారికి ఇప్పుడు ఇస్తున్న ట్రీట్‌మెంటే.. ఇప్పుడు జేఎన్.1కి కూడా సమర్థంగా పనిచేస్తుందని భావిస్తున్నారు. అయితే ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వ్యాప్తిని అరికట్టవచ్చని చెబుతున్నారు. ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని.. మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు.

## హామీలు అమలు చేయకపోతే.. కాంగ్రెస్‌కు
# కౌంట్‌డౌన్ గ్యారెంటీ

దశాబ్ది ఉత్సవాల్లో తాము విడుదల చేసిన ప్రతి ప్రగతి నివేదిక%ొా% ఓ స్వచ్ఛమైన శ్వేతపత్రం అని స్పష్టం చేశారు. ఆడిట్ రిపోర్ట్‌లు.. ఆర్బీఐ నివేదికలు ప్రతిపైసాకు లెక్కా పత్రం చూపించి ఆర్థిక స్థితిని ఆవిష్కరించాయి కదా గుర్తుచేశారు. ప్రతి రంగంలో పదేండ్ల ప్రగతి నివేదికలు ప్రచురించి.. ప్రజల ముందు ఉంచామని.. తాము దాచిందేమీ లేదని.. వాళ్లు శోధించి.. సాధించేది ఏమీ ఉండదన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేరని ఎద్దేవా చేశారు.

గ్యారెంటీలను గాలికొదిలేసిశ్వేతపత్రాలతో గారడీ చేస్తామంటే కుదరదు..ప్రచారంలో హామీలను ఊదరగొట్టి..అధికారంలోకి రాగానే మభ్యపెడతారా..?కుంటిసాకులతో పథకాలకు పాతరేస్తారా..??ఏరు దాటినంక తెప్ప తగలెయ్యడానికిఏర్పాట్లు చేసుకుంటున్నరా..?గద్దెనెక్కినంక వాగ్దానాలను గంగలో కలపడానికిరంగంమీ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి దివాలాకోరు స్టోరీలు చెప్పి.. తప్పించుకోవాలని చూస్తారా అని కేటీఆర్ నిలదీశారు. అబద్ధాలు ..అసత్యాలు చెప్పి గెలిచినంత ఈజీ కాదు నిబద్ధతతో మాట నిలబెట్టుకోవడమని స్పష్టం చేశారు. చిత్తశుద్ధి లేనప్పుడు.. తప్పించుకునే తప్పుదోవ పట్టించే వంచన బుద్ధిని ప్రదర్శించడం మీకు అలవాటే అని ఎద్దేవా చేశారు. అప్పుల ముచ్చట్లు చెప్పి ఆరు గ్యారెంటీలను నీరుగార్చాలన్నది అసలు ప్లాన్ అని అన్నారు. అంచనాలు.. అవగాహన లేకుండానే అడ్డగోల్ పాటలు పాడినారా అని నిలదీశారు. వందరోజుల్లో నెరవేరుస్తామని చెప్పిన హామీలను ఎట్లా బొందపెట్టాలన్న ఎత్తుగడల్లో భాగమే ఈ నాటకాలు అని విమర్శించారు. మీరు ఎన్ని కథలు చెప్పినా.. మీరు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చేదాకా ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.ప్రజలు అడుగుతోంది.. శ్వేతపత్రాలు కాదని.. గాలి మాటల గ్యారెంటీల సంగతి ఏంటని కేటీఆర్ నిలదీశారు. కాకిలెక్కలతో కాంగ్రెస్ తప్పించుకోవాలని చూస్తే.. తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం ఖాయమని అన్నారు. హామీలు అమలు చేయలేకపోతే.. అధికార కాంగ్రెస్ కు కౌంట్ డౌన్ గ్యారెంటీ అని జోస్యం చెప్పారు.

## రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా ఢిల్లీలో తెలంగాణ భవన్

ప్రస్తుత భవనాల స్థితి, అధికారులు, సిబ్బంది నివాసగృహాల స్థితిపై సీఎం ఆరా తీశారు. మూడు, నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో చాలా వరకు శిథిలావస్థకు చేరాయని, మరమ్మతులు చేయిస్తున్నామని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ చెప్పారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నూతన భవనం నిర్మించుకుందామని సీఎం అన్నారు. అంతకు ముందు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల విభజనపై దృష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం భవన్ మ్యాప్‌ను పరిశీలించారు. ఆస్తుల విభజనపై అధికారులకు పలు సూచనలు చేశారు.

## రాష్ట్రంలో 20 మంది
# ఐపీఎస్‌ల బదిలీ..

**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో 20 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర డీజీపీగా రవిగుప్తాకు పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించింది. రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్‌గా అంజనీకుమార్‌ను నియమించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా రాజీవ్ రతన్‌ను నియమించింది.

బదిలీలు అయిన ఐపీఎస్‌లు వీళ్లే..

1. రాష్ట్ర డీజీపీగా రవిగుప్తా
2. రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్‌గా అంజనీకుమార్
3. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా రాజీవ్ రతన్
4. ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్
5. స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్
6. జైళ్ల శాఖ డీజీగా సౌమ్య మిశ్రా
7. సీఐడీ చీఫ్‌గా శిఖా గోయెల్
8. రైల్వే %d% రోడ్ సేఫ్టీ డీజీగా మహేశ్ భగవత్
9. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా అనిల్‌కుమార్
10. హోంగార్డు ఐజీగా స్టీఫెన్ రవీంద్ర
11. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టర్‌గా కమలాసన్ రెడి
12. ఐజీ పర్సనల్‌గా చంద్రశేఖర్ రెడ్డి
13. హెడ్ క్వార్టర్స్ జాయింట్ సీపీగా సత్యనారాయణ
14. సీఐడీ డీజీగా రమేశ్ నాయుడు
15. హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ రమేశ్
16. ఏసీబీ డైరెక్టర్‌గా ఏఆర్. శ్రీనివాస్
17. సెంట్రల్ జోన్ డీసీపీగా శరత్ చంద్ర
18. ఎస్‌బీఐ చీఫ్‌గా సుమతి
19. హైదరాబాద్ జోన్ ఐజీగా తరుణ్ జోషి
20. ఎం.శ్రీనివాసులు ( డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేశారు)

## మరో 49 మంది
# ఎంపీలపై వేటు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

గత వారం లోక్‌సభలో జరిగిన భద్రతా ఉల్లంఘన పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. గతవారం ఇద్దరు దుండగులు లోక్‌సభ ఛాంబర్‌లోకి ప్రవేశించి భయాందోళనలు కలిగించిన సంగతి తెలిసిందే. ఆ భద్రతా వైఫల్యంపై హోమ్ మంత్రి అమిత్ షా మాట్లాడాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో వారిపై స్పీకర్ సస్పెన్షన్ వేటు వేస్తున్నారు. ఈ రోజు (మంగళవారం) కూడా ప్రతిపక్ష సభ్యులు సభను సజావుగా సాగనివ్వకపోవడంతో ఏకంగా 49 మందిని స్పీకర్ సస్పెండ్ చేశారు ఈ శీతాకాల సమవేశాల మొత్తానికి వారిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. తాజా వేటుతో కలిపి ఈ సెషన్‌లో సస్పెండ్ అయిన మొత్తం ఎంపీల సంఖ్య 141కి చేరుకుంది. పార్లమెంట్ చరిత్రలో ఒకేసారి ఇంత మంది సభ్యులు ఎప్పుడూ సస్పెండ్ కాలేదు. తాజాగా సస్పెండ్ అయిన ఎంపీల్లో ఫరూక్ అబ్దుల్లా, శశి థరూర్, కార్తీ చిదంబరం, సుప్రియా సూలే, డింపుల్ యాదవ్, మనీశ్ తివారి తదితరులు ఉన్నారు. సభలో భద్రతకు సంబంధించిన ఏదైనా సంఘటన సచివాలయం పరిధిలోకి వస్తుందని, కేంద్ర జోక్యం ఉండదని గత వారం లోక్‌సభ స్పీకర్ స్పష్టం చేశారు.

## బాక్సింగ్‌లో విజేతలుగా నిలిచిన కనగర్తి పాఠశాల విద్యార్థులు



**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 19(అక్షరం న్యూస్ )**

ఓదెల మండలంలోని కనపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ లో జరిగిన బాక్సింగ్ పోటీలో విజేతలుగా నిలిచారు వివరాలు కి వెళ్తే సోమవారంకరీంనగర్ బెడ్కర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ స్థాయి బాక్సింగ్ పోటీల్లో కనగర్తి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్తి అద్భుతంగా విజేతలుగా నిలిచారు ఈ నేపథ్యంలో మహబూబ్ బాద్ జిల్లా తొర్రూరు లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక అయినాపెండెం శివ, పెండేం పవన్ కుమార్, ముద్దమల్ల అజయ్,లింగాల విశాంత్ లు ఎన్నిక ఐనట్లు పాఠశాల పి ఈ టి విష్ణు తెలిపారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ. హోరా హోరీ గా సాగిన ఈ పోటీల్లో కనగర్తి విద్యార్థుల ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది అని సర్పంచ్ శ్రీ కోట దామోదర్ రెడ్డి, కనగర్తి పంచాయితీ సెక్రటరీ ముత్యాల సందీప్ పాఠశాల హెచ్‌ఎం. రమేష్ విద్యార్థుల పోరాట పటిమకు అభినందించారు అదేవిధంగాఈ ఏడాది క్రీడల్లో ఓదెల మండలం అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపడం ఓదెల మండలానికి గర్వంగా ఉంది అని ఎంఈఓ ఆరేపల్లి.రాజయ్య సంతోషం వ్యక్తం చేశారు.గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## న్యూ ఇయర్ వేడుకలపై
# ఆంక్షలు..

**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొత్త సంవత్సరం వేడుకలను డిసెంబర్ 31న రాత్రి ఒంటి గంట లోపు ముగించాలి. పబ్‌లు, రెస్టారెంట్లతో పాటు ఈవెంట్ నిర్వాహకులు 10 రోజుల ముందే అనుమతి తీసుకోవాలి. ప్రతీ ఈవెంట్‌లో సీసీ కెమెరాలు, సెక్యూరిటీని తప్పక ఏర్పాటు చేయాలి. 45 డెసిబెల్స్‌కు మించి ఎక్కువ శబ్దం ఉండొద్దని పోలీసులు ఆంక్షలు విధించారు. ఈవెంట్ సామర్థ్యానికి మించి పాసులు ఇవ్వొద్దని ఆదేశించారు.

న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్, గంజాయి వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా లిక్కర్ సరఫరా చేయకూడదన్నారు. పబ్స్‌లో అశ్లీల నృత్యాలు నిషేధం అని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపరాదు. ఒక వేళ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే రూ. 10 వేలు జరిమానా, ఆర్నెళు జైలు శిక్ష విధిస్తామన్నారు. అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. సాధారణ పౌరులకు ట్రాఫిక్ సమస్య సృష్టించొద్దని సూచించారు. లిక్కర్ ఈవెంట్స్‌లో మైనర్లకు అనుమతి లేదు. ఒక వేళ అనుమతిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

## మున్సిపల్ లో విలీనం చేసిన గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు "కృషి"

-మున్సిపల్ లో తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలి

-మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ మున్సిపల్ పాలకవర్గానికి సూచన




**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలను గ్రామపంచాయతీలుగా కొనసాగించేందుకు కృషి చేస్తామని మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం పర్యటన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మున్సిపల్ లో విలీన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలుగా మున్సిపల్ లో తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ పాలకవర్గానికి ఎమ్మెల్యే కేటీఆర్ సూచించారు. సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలీన గ్రామాల ప్రజలు మంత్రి కేటీఆర్ ను కలిశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విలీన గ్రామాలను యదా విధిగా గ్రామపంచాయతీలుగా కొనసాగించేలా కృషి చేస్తామని తెలిపారు.

## నేడు రాష్ట్రపతి పర్యటన
### నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నామని ట్రాఫిక్ డీసీపీ సుబ్బారాయుడు తెలిపారు. రాష్ట్రపతి ఉదయం 9.30 నుంచి 10.15 నిమిషాల వరకు హకీంపేట్ ఎయిర్‌పోర్టు కు వెళ్లనుండడంతో లోత్‌కుంట టి జంక్షన్, బైసన్ గేట్, హెలిప్యాడ్ వై జంక్షన్, యాప్రాల్ రోడ్డు, నవ్య జంక్షన్, బొల్లారం చెక్‌పోస్టు, హకీంపేట్ ఎయిర్‌పోర్స్ స్టేషన్ వై జంక్షన్ రూట్లను మూసి వేస్తున్నామని వివరించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.40 మధ్యలో తిరుగు ప్రయాణంలోను వీటిని మూసివేస్తామని పేర్కొన్నారు.

సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటలకు సికింద్రాబాద్ పారేడ్ గ్రౌండ్స్‌కు రాష్ట్రపతి వెళ్తుండడంతో ఆ సమయంలో లోతుకంట టి జంక్షన్, ఎంసీఈఎంఈ సిగ్నల్, లాల్ బజార్ టి జంక్షన్, తిరుమలగిరి ఎక్స్ రోడ్స్, సికింద్రాబాద్ క్లబ్ గేట్, ఎన్‌సీసీ ఎక్స్ రోడ్స్, తివోలి ఎక్స్ రోడ్స్, ఫ్లాజా ఎక్స్ రోడ్స్, ఫ్లాజా, సీటీఓ కూడలీని మూసివేస్తున్నామని చెప్పారు. రాత్రి 7. 45 నిమిషాల నుంచి 8. 45 నిమిషాల మధ్యలో తిరుగు ప్రయాణంలో ఈ రూట్‌లోని జంక్షన్లను మూసేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## సెటిల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 19(అక్షరం న్యూస్)**

స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని పెద్ద కమిర గ్రామంలో మంగళవారం విజ్ఞన్న బ్యాట్మెంటన్ ఓదెల కాల్వ శ్రీరాంపూర్ సుల్తానాబాద్ మండలాల టోర్నమెంట్ను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికలు విజయం సాధించి మొదటిసారిగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామ ప్రజలు క్రీడాకారులు యువకులు భారీ ఎత్తున స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేవిజయ రమణరావు టాస్ వేసి టోర్లమెంటును ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడ అనేది మానసిక ఉల్లాసానికి తుహదపడుతుందని ఆటలో గెలుపు ఓటమి సహజమేనని ఓటమి ఎలా గెలవాలో నేర్పిస్తుంది గెలుపు ఆనందాన్నిస్తుందని అన్నారు క్రీడ అనేది స్నేహపూరిత సంబంధాలను కలుపుతుందని ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో ఆడితే విజయం సాధిస్తారని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మండల ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్స్ సన్మానం చారు అదే విధంగా ఎమ్మెల్యే గ్రామ యూత్ గ్రామాల నుండి వచ్చిన నాయకులు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్లు చింతం కుమార్ స్వామి ఆళ్ల సుమన్ రెడ్డి కటుకూరు సమ్మిరెడ్డి నాయకులు అంబాల కొమురయ్య ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ కంకణాల భాస్కర్ రెడ్డి రౌతు మనోజ్ నోముల సాగర్ రెడ్డి బోరకుంట శంకర్ రెడ్డి రజనీకాంత్ రవి ఉప సర్పంచ్ నిమ్మా నాయక్ ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి బండారి రాజ్ కుమార్ గడిగొప్పుల సంతోష్. జక్కుల వెంకటస్వామి తీర్థాల వీరన్న గోశిక రాజేశం నోముల మాధవరెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువత క్రీడాకారులు పాల్గొన్నారు



## ప్రజల ఆశీర్వాదానికి జీవితాంతం రుణపడి ఉంటా
### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్.

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 19/ అక్షరం న్యూస్ :**

ప్రజల ఆశీర్వాదానికి తాను జీవితాంతం రుణపడి ఉంటానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను ఆయన కార్యాలయంలో మై హోమ్ అవతార్, హాల్మర్క్ వీసినియా అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు పూలమాలలు, శాలువాతలతో ఘనంగా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. మై హోమ్ అవతార్, హాల్మర్క్ వీసినియాలలో నెలకొన్న సమస్యలను తనవంతు బాధ్యతగా పరిష్కరిస్తానన్నారు. అందరి మద్దతు, ఆశీర్వాదంతో 4వసారి విజయం సాధించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మరింత బాధ్యతతో పని చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, అధ్యక్షులు శ్రీరాములు, రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్వి ఇంచార్జి శ్రావణ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## క్రూరమృగాల దాడిలో
# మరణిస్తే 10 లక్షలు..

**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

క్రూరమృగాల దాడిలో బాధితులకు ఇచ్చే పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. మరణిస్తే గతంలో రూ.5 లక్షలు ఇస్తుండగా, దానిని రూ.10 లక్షలకు పెంచింది. స్వల్ప గాయాలైతే గతంలో చికిత్స ఖర్చులను మాత్రమే భరించేవారు. ఇకపై రూ.లక్ష వరకు చికిత్స ఖర్చు, రూ.10వేలు పరిహారంగా చెల్లిస్తారు. తీవ్రంగా గాయపడిన వారికి చికిత్సతోపాటు రూ.75వేలు పరిహారంగా ఇస్తుండగా, ఇప్పుడు పరిహారాన్ని రూ.లక్షకు పెంచి, చికిత్స ఖర్చును రూ.3 లక్షలకు పరిమితం చేశారు.పశువులు మరణిస్తే గతంలో పశువు విలువను పశుసంవర్ధకశాఖ అధికారి గణిస్తే, పరిహారం చెల్లించేవారు. ఇకపై ఆయనతోపాటు అటవీశాఖకు చెందిన సీనియర్ అధికారి, గ్రామ సర్పంచ్ కలిసి విలువ నిర్ణయిస్తారు. గరిష్ఠంగా రూ.50వేలు చెల్లిస్తారు. పంటనష్టానికి గతంలో రూ.6వేలు ఇవ్వగా, ఇకపై రూ.7500 చెల్లిస్తారు.

హార్టికల్చర్ పంటలు ధ్వంసం అయితే రెవెన్యూ శాఖ అధికారులు ఇచ్చే నివేదిక ప్రకారం రూ.7,500 నుంచి రూ.50వేల వరకు ఇచ్చేవారు. ఇకపై పరిహారంలో మార్పు లేకపోయినా, హార్టికల్చర్, రెవెన్యూ అధికారులు పంటనష్టంపై నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## తప్పు చేయకపోతే ఎందుకు పారిపోతున్నారు ?

**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని తెలంగాణ ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు.పార్లమెంట్‌లో భద్రతపై ప్రశ్నిస్తే ఎంపీలను సస్పెండ్ చేశారని ఆయన మండిపడ్డారు. బీజేపీ ఎంపీ సిఫార్సుల వల్లే నిందితులకు పాసులు వచ్చాయని, వారిని కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని పొన్నం ఆరోపించారు. పార్లమెంట్.. రాజ్యాంగాన్ని అమలుచేసే వేదిక అని, అక్కడ ఘటన జరిగి వారం రోజులైనా దోషులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. తప్పు చేయకపోతే ఎందుకు పారిపోతున్నారు అంటూ బీజేపీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. పార్లమెంట్ భద్రతపై విచారణ జరపాలని, ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని పొన్నం డిమాండ్ చేశారు.

# సిఐటియు గెలవాలి-మార్పు రావాలి

**పోరాటాలకు ఆకర్షితులైన, జీడికే 1ఁ3 ఇంక్లైన్, కార్మికులు 25 మంది సీఐటీయూ లో చేరిక.**
**అలవెన్స్పై ఇన్కమ్ టాక్స్ కార్మికులందరికీ రియంబర్స్మెంట్ చేయిస్తాం తుమ్మల రాజారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు.**







**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 11/ అక్షరం న్యూస్**

సోమవారం ఉదయం ఏడు గంటలకు, జీడికే 1&3 ఇంక్లైన్ లో పిట్ కార్యదర్శి దాసరి సురేష్ అధ్యక్షతన ఏర్పాటైన గేట్ మీటింగ్కు ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు గత 2011 నుంచి అలవెన్స్పై ఇన్కమ్ టాక్స్ కోల్ ఇండియాలో అధికారులకు కార్మికులకు తిరిగి చెల్లిస్తున్నారు మన సింగరేణిలో కూడా అధికారులకు చెల్లిస్తున్నారు కార్మికులకు చెల్లించాలని అప్పటినుండి పోరాడుతున్నప్పటికీ గతంలో గెలిచిన జాతీయ సంఘాలు కావచ్చు ప్రాంతీయ సంఘాలు కావచ్చు ఇప్పటివరకు కూడా ఆ ఒప్పందాలను అమలు చేయించడంలో పూర్తి స్థాయిలో సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలు విఫలం చెందడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు నికరంగా సిఐటియు కార్మిక పక్షాన నిలుచుండి పోరాడుతుందని కచ్చితంగా సింగరేణిలో సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఖచ్చితంగా అలవెన్స్పై ఇన్కమ్ టాక్స్ కార్మికులందరికీ రియంబర్స్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కచ్చితంగా సంవత్సరానికి 30 వేల నుండి 60 వేల రూపాయల వరకు ప్రతి కార్మికునికి లాభం చేకూరుతుందని, ఆయన తెలియజేశారు, యూనియన్ పూర్వ నాయకులు సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ వ్యాప్తంగా సిఐటియు కార్మికుల పక్షాన పోరాడుతుందని సింగరేణిలో కూడా నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ స్థానిక సమస్యలైనా మంచినీరు రోడ్లు, గ్రానేజీ వ్యవస్థ మెరుగుదల కోసం పోరాడి విజయాలు సాధించిందని అందులో భాగంగానే మంచినీటి పోరాటం వల్ల ఈరోజు గోదావరిఖనిలో 10 ఆర్ ఓ ప్లాంట్ నిర్మాణం జరిగిందని త్వరలోనే గ్రాడ్యుటి ఫిల్టర్ బెడ్లు నిర్మాణం జరగబోతుందని ఇప్పటికే మురుగునీటి శుద్ధి కేంద్రాలు జీడీకే -2%ఽ2ూా% ఇంక్లైన్ వద్ద నిర్మాణం జరుగుతుందని రేపు 27న జరిగే ఎన్నికలలో సిఐటియూ ఉదయించే సూర్యుడి గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే నికరంగా నిలబడి హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు, అనంతరం వివిధ యూనియన్ల నుండి 25 మంది కార్మికులు యూనియన్లో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి గారు సిఐటియు కండవల కప్పి ఆహ్వానించారు. యూనియన్ లో చేరిన కార్మికులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం1 ఏరియా బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మేదరి సారయ్య, మండే శ్రీనివాస్, పిట్ కార్యదర్శి దాసరి సురేష్, జాయింట్ సెక్రెటరీ జి సాయికృష్ణ, సాగర్ శశి, బ్రాంచి ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఆరేపల్లి రాజమౌళి, వంగల శివరాం రెడ్డి తదితర 50 మంది కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 18/ అక్షరం న్యూస్**

29వ డివిజన్ లో సోమవారం పట్టణ ప్రగతి నిధులు 14లక్షలతో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ .. ఈ కార్యక్రమంలో మేయర్ అనిల్ కుమార్, మున్సిపాల్ కమిషనర్ నాగేశ్వర్రావు, ఆ డివిజన్ కార్పోరేటర్ మహంకాళి స్వామి, కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్,సీనియర్ నాయకుడు మరెల్లి రాజిరెడ్డి డివిజన్ నాయకులు డివిజన్ కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే విజయ్ ప్రత్యేక పూజలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 19 అక్షరం న్యూస్**

కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని మంగళవారం రోజున కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అనంతరం ఆలయ అర్చకులు విజయరమణారావును మరియు కుటుంబ సభ్యులను వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు వారి వెంట పలు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

# సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు యధావిధిగా నిర్వహించాలి

**కోర్టులో మళ్ళీ కేసు వేయడం వెనుక ఐఎన్టియుసి హస్తముంది.**
**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్యల ఉద్ఘాటన**



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 17/ అక్షరం న్యూస్**

సింగరేణి లో కేంద్ర కార్మిక శాఖా షెడ్యూల్ ప్రకారం గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సిదేనని, ఎన్నికలు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మళ్ళీ కోర్టులో కేసు వేయడం వెనుక ఐఎన్టీయుసి హస్తముందని, వెంటనే కేసును వాపసు తీసుకొని ఎన్నికలు జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య లు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో జరిగిన ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితమే జరగవలసిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదాల మీద వాయిదాలు, ఇటు టీబీజీకేఎస్, యాజమాన్యం, అటు ప్రభుత్వం కలగలిసి వారి యొక్క అనుబంధ సంఘానికి లబ్ధి చేకూర్చే విధంగా, పైరవీకారుల పాయిదా కోసం ఎన్నికలు నిర్వహించకుండా కుట్రలు చేశారని వారు ఆరోపించారు. కరోనాకాలం అని ఒకసారి, శాంతిభద్రతల సమస్య అని ఒకసారి, అసెంబ్లీ ఎన్నికల కోసం మరోసారి రకరకాల సాకులు చెబుతూ వస్తున్నారని వారన్నారు. సింగరేణి లో ఏఐటియుసి న్యాయ పోరాటం చేయటం వల్ల ఈనెల 27న గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన దరిమిలా ప్రచారం మొదలైందని, అందుకొరకు కావాల్సిన ఏర్పాట్లు కూడా సింగరేణి కంపెనీ చేస్తుందని వారు పేర్కొన్నారు. ఇంకా వారం రోజులకు ప్రచారం ముగిసి పోలింగ్ జరగనున్న సందర్భంగా ఇంధన వనరుల శాఖ కార్యదర్శి శర్మ మళ్లీ వాయిదా కావాలని కోరడం వెనుక ఐఎన్టీయుసి హస్తమున్నదని వారు ఆరోపించారు. ఇలాంటి పన్నాగాలు పన్నుతున్న వారి నిజస్వరూపాన్ని గమనించాలని కార్మిక వర్గానికి వారు విజ్ఞప్తి చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి కి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి బెదిరిపోయి, సమయం చిక్కితే టీబీజీకేఎస్ వారిని ఇతర జంపు జిలానీలను చేర్చుకొని లాభపడవచ్చని కాంగ్రెస్ అనుబంధ సంఘం రాజధానిలో మంత్రాంగం నడుపుతోందని వారు విమర్శించారు. టిబిజికేఎస్ విధానాల వలన బిఆర్ఎస్ కొల్బట్టులో ఎలా పతనమైందో కాంగ్రెస్ పెద్దలు గమనించాలని వారు కోరారు. న్యాయబద్ధంగా, ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు యధావిధిగా జరిగేలా చర్యలు చేపట్టాలని,గత ప్రభుత్వం అనుసరించిన విధానాలకు మీరు కూడా పాల్పడితే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లు అవుతుందని వారు పేర్కొన్నారు.అధికారం కోసం ప్రాకులాడే యూనియన్లు, సర్కారు సంఘాలకు చెంపపెట్టుగా ఓటు తీర్పు ద్వారా ఏఐటీయుసి ని గెలిపించాలని తద్వారా కార్మిక వర్గందే విజయమని చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం, నాయకులు సంకె అశోక్, రంగు శ్రీనివాస్, యస్ వెంకటరెడ్డి ,కన్నం లక్ష్మి నారాయణ, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, పి.నాగేందర్, ఎం.సంపత్, బండి మల్లేశ్, సయ్యద్ సోహేల్, ఏలేశ్వరం సత్యనారాయణ, జే.దేవయ్య, సిద్దమల్ల రాజు, గొడిశల నరేశ్, ఎజ్జ రాజయ్య, తాళ్లపల్లి మల్లయ్య, ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలకు చేరుకున్న అయోధ్య రాముని అక్షింతలు..



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 29,అక్షరం న్యూస్.**

అయోధ్య రాముని పరమ పవిత్ర అక్షింతలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కుటుంబాలకు అందజేయాలనే సంకల్పంలో భాగంగా అయోధ్య నుంచి శ్రీరాముని అక్షింతలు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు హనుమకొండ నుండి పరకాలకు తీసుకురావడం జరిగింది. సోమవారం రాత్రి వ్యవసాయ మార్కెటు నుండి కుంకుమేశ్వర ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో భద్రపరిచారు. వాటిని జనవరి మొదటి వారంలో పరకాల, నడికూడ మండలంలోని ప్రతి ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేయడం జరుగుతుందని ట్రస్ట్ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోడగండ్ల శ్రీకాంత్, కాటిక మహేందర్, గండ్ర శ్రీనివాస్ రెడ్డి,శేషు, రమేష్ ,గిరి ప్రసాద్, సునీల్, సతీష్, జగదీష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ సీజ్ చేసిన మైనింగ్ అధికారులు

## - అక్రమంగా మట్టి తరలిస్తున్నందుకు చర్యలు




**రాజన్న సిరిసిల్ల బ్యూరో/డిసెంబర్ 19 (అక్షరం న్యూస్):**

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ ను జిల్లా మైనింగ్ శాఖ అధికారులు సీజ్ చేశారు. మంగళవారం తంగళ్ళపల్లి వద్ద అక్రమంగా టిప్పర్ ద్వారా మట్టిని తరలిస్తున్నట్లు మైనింగ్ అధికారుల దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన సహాయ సంచాలకులు సైదులు సంబంధి త టిప్పర్ ను సీజ్ చేయాల్సిందిగా రాయల్టీ ఇన్స్పెక్టర్ సైదులును ఆదేశించా రు. దీంతో రాయల్టీ ఇన్స్పెక్టర్ సైదులు టిప్పర్ ను సీజ్ చేసి సిరిసిల్ల బస్ డిపోకు తరలించారు. జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏ. డి సైదులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఏఐటీయూసీ ని గెలిపిస్తేనే కార్మికులకు మనుగడ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 19 అక్షరం న్యూస్:**

మహానుభావులు స్థాపించిన ఏఐటియుసి నీ గెలిపించడం ద్వారానే కార్మికుల హక్కులు కార్మికుల పని భారం సంస్థ మనుగడ ఉంటుందని ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య అన్నారు. మంగళవారం ఆర్.జి.3 డివిజన్ ఓసిపి 2 లో ఫిట్ సెక్రెటరీ మర్రి రాజు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగినది ఈ మీటింగుకు అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య హాజరై మాట్లాడుతూ మహానుభావులు స్థాపించిన ఏఐటియుసి నీ గెలిపించడం ద్వారానే కార్మికుల హక్కులు కార్మికుల పని భారం సంస్థ మనుగడ ఉంటుందని అన్నారు గవర్నమెంట్ సంఘాలని గెలిపిస్తే గత రెండు పర్యాయాలు ఆగమైన కార్మికులు మరియు సింగరేణి సంస్థ ఇప్పటికైనా హక్కులు కాపాడే సంఘాన్ని అది ఏఐటియుసి నీ గెలిపించడం ద్వారా సాధ్యమైతదని చెప్పినారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రెటరీ ఎం ఆర్ సి రెడ్డి, ట్రేడ్ మెన్ సెక్రెటరీ ఎన్వీ రాజ్, బి పోశం, శ్రీనివాస్, సదానందం, వెంకటేశ్వర్లు, పి కనకయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఈశ్వర కృప ఆశ్రమానికి లయన్స్ క్లబ్ చేయూత: డిస్టిక్ గవర్నర్ హనుమండ్ల రాజిరెడ్డి.

**సమాజ సేవలో రామగుండం లయన్స్కు సాటి లేదు...**

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 11/ అక్షరం న్యూస్**

రామగుండం లయన్స్ క్లబ్ కు డిస్టిక్ గవర్నర్ హనుమాన్ల రాజిరెడ్డి అధికారిక పర్యటనలో బాగంగా క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, సెక్రటరీ బంక కళావతి, ట్రెజరర్ మనిషా అగర్వాల్ ఆధ్వర్యంలో డిస్టిక్ గవర్నర్ దంపతులకు ఘనంగా స్వాగతం పలికి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులచే ఆశీర్వచనము అందజేశారు. శాలువాతో సన్మానించారు. ఈశ్వర కృప ఆశ్రమానికి ప్రింటింగ్ మిషన్ ఈశ్వర కృప వృద్ధాశ్రమం వాసుల వ్యవక్షేమాలు గురించి విచారించి తమ నిర్వహణ పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈశ్వర కృప వృద్ధాశ్రమం అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆశ్రమం కంప్యూటర్లకు అవసరమయ్యే కలర్ ప్రింటర్ మరియు జిరాక్స్ మిషన్లు అందజేస్తారు దీనికి ఆశ్రమం అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజే స్తూ ఆశీర్వాదానికి ఒక గదిని వారు తెలియపరిచినారు. ఈ కార్యక్రమాలో పాల్గొన్నవారు గంట సత్తయ్య, బి వెంకయ్య, ఏ సీతారాం రెడ్డి, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ వెంకటరమణారెడ్డి, ట్రెజరర్ రాజేంద్రప్రసాద్, ఆర్సి అశోక్, జెడ్ సి సోమారపు లావణ్య, మాజీ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, సీనియర్ సభ్యులు తపాడియా, మేడిశెట్టి గంగాధర్, బంక రామస్వామి, తానిపర్తి గోపాల్ రావు, గుగ్గిళ్ళ రవీంద్ర చారి, కజంపురం రాజేందర్, పి మల్లికార్జున్, డాక్టర్ వెంకటేశ్వర్లు, బాబురావు, ముడతనపల్లి సారయ్య, పోకల ఆంజనేయులు, మనోజ్ కుమార్ అగర్వాల్, బేణిగోపాల్ త్రివేది, ఏలేశ్వరం చంద్రమౌళి, సత్యనారాయణ గుండా రాజు, దొమ్మేటి తిరుపతి తో పాటు లయన్ మహిళలు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా.



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 29,అక్షరం న్యూస్.**

పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్.యూత్ నాయకులు కంచ క్రిష్ణ (కిట్టు) ఆదివారం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి క్రిష్ణ పార్థీవ దేహాన్ని సందర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన అర్శనపల్లి సమ్మక్క, అయిలి రవీందర్ గౌడ్, చిట్టిరెడ్డి కళింగ రెడ్డిల కుటుంబ సభ్యులను అదేవిధంగా లక్ష్మీపురం గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన మార్క బిక్షపతి, పల్లెబోయిన సారమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరకాల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఆముదాల పెల్లి అశోక్ గౌడ్, పరకాల పి ఏ సి ఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య, ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీలకు రగ్గులు పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ డిసెంబర్ 19**

కుదునూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామం వీరాపురం లో మంగళవారం నాడు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం ఆధ్వర్యంలో యాభై ఆదివాసీ కుటుంబాలకు శీతాకాలం దృష్ట్యా రగ్గులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రఖండ సంఘటనా కార్యదర్శి గొంది శోభన్ బాబు సహ కారదర్శి గోగికార్ రామలక్ష్మణ్ (అక్షరం) తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధల్లో వీఆర్ఎల జీవితాలు

## కష్టాల్లో నెట్టేసిన శాఖ పరమైన బదిలీలు వేతన చెల్లింపులు, సదుపాయాలు శూన్యం




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),డిసెంబరు 19,అక్షరం న్యూస్.**

గత తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖ లో చేపట్టిన సంస్కరణల లో భాగంగా ధరణి' ప్రవేశ పెట్టి భూ'లావా దేవి ల విషయం లో వి.ఆర్.ఏ.ల పాత్ర ను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మండల పరిధి లోని 52 మంధి ఎఫెక్ట్ కాగా, వీరిలో ఏడుగురు వి.ఆర్.ఏ లు మినహా మిగతా 45 మంధి కు విద్యా,రెవెన్యూ,వైద్య,నీటి పారుదల, శాఖల్లో కొత్త ఉద్యోగాలకు బదిలీలు జరిగాయి. కానీ ఇంత వరకు ఎలాంటి వీధి,విధానాలు,ఐ.డి.కార్డులు, వేతన సవరణలు గాని నోచుకోలేదు. పైగా గత ఆగష్టు నెల నుంచి ఇంత వరకు వీరికి వేతన చెల్లింపులు కూడ లేక పోవడం తో జీవనం భారమై, అప్పుల పాలవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నసుమారు 23000 వీ.ఆర్.ఎ.ల ఉద్యోగాల విషయం లో గత ప్రభుత్వ నిర్ణయం కారణంగా గందర గోళం ఏర్పడింది,వి.ఆర్.ఏ.వ్యవస్థ రద్దు చేసి ఈ శాఖ ఉద్యోగులను వేరే శాఖ ల్లో బదిలీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇంత వరకు పూర్తి గా అమలుకు నోచుకోలేదు, వి.ఆర్.ఏ.ఉద్యోగాలలో ఎక్కువ శాతం వారసత్వం ద్వారానే ఉద్యోగం పొందుతారు,వీరు చాలా పెద కుటుంబాలకు చెందిన వారై ఉంటారు. చాలా తక్కువ మంధి డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకం అవుతుంటారు. రాష్ట్రంలో కనీస వేతన చట్టాలు ఎన్నో అమలులో ఉన్నప్పటికీ 24 గంటలు ఉద్యోగ బాధ్యత కలిగిన వీ.ఆర్.ఎ. లకు శ్రమ దోపిడీ జరిగిందని అనుకోవచ్చు. వీఆర్ఎలు గ్రామాలలో అన్ని శాఖలకు అనుబంధంగా ఉంటూ రోజుకు ఇరువై నాలుగు గంటలు అందుబాటులో ఉండాలి. అత్యవసర సేవలు, సెలవులతో, పండుగలతో సంబంధం లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే వీ.ఆర్.ఎ.లకు. పే స్కేలు, పిఎఫ్, మెటర్నిటీ, క్యాజువల్ సెలవులు, హెల్త్ కార్డ్స్, ఉద్యోగ భద్రత, సమయ పాలనా లాంటి వసతులు ఉండవు, పదోన్నతులు కూడ చాలా తక్కువ.,చాలి చాలని జీతంతో కుటుంబాల పోషణ భారంగా నడుస్తున్న జీవనం పై ప్రభుత్వ నిర్ణయం ఒక పిడుగులా పడింది. అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తీసుకువస్తూ వీఆర్వో వ్యవస్థ రద్దు చేసి వీఆర్ఎలను పే స్కెల్ ఉద్యోగులుగా గుర్తిస్తామని, అర్హులకు పదోన్నతులు కల్పిస్తామని, 55 సంవత్సరాలు నిండిన వారసుల కు ఉద్యోగం ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి 2 సంవత్సరాలు గడిచినా అమలుకు నోచుకోక పోవడం, తో మంత్రులకు ఎమ్మెల్యేలకు వినపత్రాలు సమర్పించడం మొదలు పెట్టినా ప్రయోజనం లేకపోవడంతో వీ.ఆర్.ఎ.లు సమ్మెకు దిగి,కొంత వరకు నూతన పోస్టింగ్ పొందగలిగారు. కానీ ఇతరత్రా సదుపాయాల ఊసే లేదు,వేతన చెల్లింపుల విషయం కూడ అసంపూర్ణమే.గత ఆగష్టు నెల నుంచి ఇంతవరకు వీరికి వేతన చెల్లింపులు లేవు, గత ప్రభుత్వ పని తీరును తప్పు పడుతూ ప్రస్తుత ప్రభుత్వం ధరణి ను రద్దు చేసి నూతన భూ చట్టాన్ని ప్రవేశ పెట్టాలనే ఆలోచన తో రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పాయింట్ సర్వీస్ కమిషన్ ద్వారా డైరెక్ట్ రిక్రూట్మెంట్ అయిన యువకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.తమ చదువులకు తగిన ఉద్యోగ బదిలీ జరుగుతుందని ఆశిస్తున్నారు.గత ప్రభుత్వ నిర్ణయాలను పాటిస్తారో , లేక కొత్త విధానాన్ని అమలు చేస్తారో తెలియక వీరంతా ఆందోళన చెందుతున్నారు.ముందుగా ప్రభుత్వం వీరందరికి వేతన చెల్లింపులు చేసి,శాఖ పరమైన ప్రభుత్వ వసతులు కల్పించి ఆధుకోవాలి.

# సింగరేణి లో ఎన్నికలకై ఏడాది గా ఏఐటియుసి పోరాటం.

### సర్కార్ సంఘాల మద్దతు తో యాజమాన్యం, ప్రభుత్వం తాత్సారం. ద్వారా సమావేశాల్లో నాయకుల ఆరోపణ.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్19/అక్షరం న్యూస్:**







సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుపాలని ఏడాది గా ఏఐటియుసి పోరాటం చేస్తే సర్కార్ సంఘాల మద్దతు తో యాజమాన్యం, ప్రభుత్వం జరుపకుండా అడ్డుకుంటుదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, లు ఆరోపించారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 2 ఇంక్లయిన్, 11వ ఇంక్లయిన్ లలో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాలం నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు సింగరేణి ఎన్నికల కై ఏఐటియుసి పోరాడుతూనే ఉందన్నారు. యాజమాన్యం గత గుర్తింపు సంఘం తో కుమ్మక్కై ఉద్దేశ్యపూర్వకంగా వాయిదాలు వేస్తుంటే ఏఐటియుసి మాత్రమే కార్మికుల పక్షం వహించి ప్రజాస్వామ్యం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించిందని వారు తెలిపారు. హైకోర్టు తీర్పు ప్రకారం కేంద్ర కార్మిక శాఖా గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపేందుకుపూనుకుందని వారు పేర్కొన్నారు.సింగరేణి లో దాదాపు 40 వేల మంది కార్మికుల కోసం ఎన్నికల కై సమయం కావాలని ఇందన శాఖ కార్యదర్శి మళ్ళీ కోర్టుకు వెళ్ళడం విడ్డూరంగా ఉందని వారన్నారు.జాతీయ రాజకీయ వ్యూహం ప్రకారం మునుగోడు లో బిజెపి ని,రాష్ట్రంలో బిఆర్ఎస్ ను ఓడించడానికి సిపిఐ తీర్మానించడం సమయానుకూలంగా ప్రజల కోసం తీసుకున్న నిర్ణయాలని వాటి గురించి ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడడం వీరి అజ్ఞానానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.గ్రూప్ తగాదాలతో రెండు వేజ్ బోర్డు లలో సభ్యులు గా లేని వారు ఒకసారి గుర్తింపు సంఘం గా గెలిపిస్తే అవినీతి కి కేరాఫ్ అడ్రస్ గా మారిన వారు ఏఐటియుసి ని విమర్శించె నైతికత లేదని వారన్నారు. ప్రశ్నించే గొంతుకగా,పోరాడే సంఘం గా ఏఐటియుసి ని గుర్తించి బారీ సంఖ్యలో కార్మికులు యూనియన్ లో చేరుతున్న యువతరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు.ఎన్ని అడ్డంకులు కల్పించినా ' నక్షత్రం 'మెరుపును ఎవ్వరూ ఆపలేరని ప్రకటిస్తూ అత్యధిక మెజారిటీతో ఏఐటియుసి ని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.గతంలో సాధించిన ప్రధాన మైన హక్కులతో పాటు భవిష్యత్తు కార్యాచరణ ను ఎన్నికల ప్రణాళిక ద్వారా శ్రామిక లోకానికి సవివరంగ తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, బోగ సతీష్ బాబు, పర్లపెల్లి రామస్వామి, యం.సంపత్, మిట్ట శంకర్, కన్నం లక్ష్మి నారాయణ, ఎస్.వెంకట్ రెడ్డి, గొడిశల నరేశ్, సిద్దమల్ల రాజు, చెప్యాల భాస్కర్, ఏవీఎస్ ప్రకాష్, ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్, కీర్తి శేఖర్, జగదీష్, అంగడి రమేష్, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, తదితరులు పాల్గొన్నారు.

**జిడికే 2వ ఇంక్లైన్,జిడికే 11 వ ఇంక్లయిన్ నుండి 50 మంది ఏఐటియుసి లో చేరిక.**

గేట్ మీటింగ్ అనంతరం జిడికే 11 వ ఇంక్లయిన్ లో పని చేస్తున్న కార్మికుల తో టిబిజికేఎస్ కు చెందిన బుచ్చయ్య, చెంద్రమౌళి, రాజేంద్రప్రసాద్, మల్లేశ్, తిరుపతి ల ఆద్వర్యంలో 50 మంది ఏఐటీయుసి లో చేరారు. వారికి నాయకులు ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.

# గోదావరిఖనిలోని గోదావరినదిలోకి విషతుల్యాలు.

- -కాలుష్య కోరల్లో గోదావరి.
- -ప్రమాదపు అంచుల్లో పారిశ్రామిక ప్రజలు.
- -పట్టించుకోని ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యం, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు,నగర పాలక సంస్థ అధికారులు.
- -మద్దెల దినేష్.





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 19/అక్షరం న్యూస్:**

గోదావరి నదిలోకి నేరుగా ఆర్ ఎఫ్ సి ఎల్ నుండి రసాయనాలతో కూడిన నీరు కలిసి ప్రజల ప్రాణాలకు ముప్పు వస్తున్న పట్టించుకోని గత పాలకులు,ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం,పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చేసిన తప్పిదం వల్లే కలుషిత నీరు నేరుగా గోదావరిలో కలుస్తున్నాయని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎస్టీపిలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం పూర్తి నిర్లక్ష్యం వహించరన్నరు.గత స్థానిక మాజీ ఎమ్మెల్యే అన్ని అభివృది చేసినట్లు చెప్పుకొని అయిదు ఎండ్లు కాలయాపన చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని కూడా అందించలేని గొప్ప ఎమ్మెల్యే అని విమర్శించారు.ఆయన ఏమో వాటర్ ప్లాంట్లు పెట్టుకొని ప్రజలకేమో మురుగు నీటితో పాటు అదనంగా రసాయనాలతో కూడిన నీళ్లు అందించారని,అందిస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రజలు రోగాల బారిన పడుతున్నా పట్టించు కోవడం లేదన్నారు. ఫైట్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో గతంలో తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు, ఆర్ ఎఫ్ సి ఎల్ రసాయనాలతో కూడిన నీరు నేరుగా గోదావరిలోకి వస్తుందని ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు వచ్చి పర్యవేక్షించి హెచ్చరికలు జారీ చేసి ఏడాది గడువు ఇచ్చారని గడువు దాటి ఏడాదిఅయిన యాజమాన్యం,కాలుష్య నియంత్రణ అధికారులలో స్పందన లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.యుద్ధ ప్రాతిపదికన ఆర్ ఎఫ్ సి ఎల్ నుండి వచ్చే విషపు రసాయనాలతో కూడిన నీరు నిలుపుదల చేయాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు.మరల టీఎస్పిసిబి,సిపిసిబి లకు ఫిర్యాదు చేశామన్నారు.అదే విధంగా ఎస్ టి పి లు రామగుండం నగర పాలక సంస్థ ఏర్పాటు చేయాలని స్వచ్ఛమైన నీరు అందించాలని సంబంధించిన అధికారులను, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే వీటి పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.



## ఎమ్మెల్యే విజయ రమణారావు కలిసిన ఐఎన్టీసీ జిల్లా నాయకులు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 19 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుని ఐఎన్టీసీ 327 పెద్దపల్లి జిల్లా నాయకులు కలిసి అభినందన తెలిపినారు. ఈ కారక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధానా కార్యదర్శి రాజ్‌కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి కోటి, పెద్దపల్లి డివిజన్ ??కార్యదర్శి ఇందిరపు లింగయ్య, పెద్దపల్లి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి తిరుపతి ఐలు స్వామి శీను ఇమ్మాన్యుయేల్, సురేష్, ప్రదీప్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు నిరంతర వృత్తి నైపుణ్యాభివృద్ధి పరిశీలన



**సూర్యాపేట/ నేరేడుచర్ల/డిసెంబర్ 19 అక్షరం న్యూస్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ను మంగళవారం నిరంతర వృత్తి నైపుణ్యాభివృద్ధి( సి పి డి సెల్) పరిశీలన బృందం సందర్శించి, ప్రతి తరగతిలో విద్యార్థిని విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను,విద్యార్థులనోటు పుస్తకాలు,జవాబుపత్రాలు ,సంబంధితరికార్డుల ఆధా రంగా పరిశీలించారు, ప్రభుత్వం నిర్దేశించిన "ఉన్నతి", "లక్ష్య" కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు వై నర్స కుమారి పద్మావతి, సైదులు, రషీద్ ఖాన్, షౌరీ, వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, రవి, కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం.





**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 19, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిరోజు నిత్య అన్నదానం జరుగుతుంది. మహ ఆన్నదనంలో భాగంగా మంగళవారం పరకాల పట్టణానికి చెందిన కుక్కల విజయ్ కుమార్ ధర్మపత్ని సునంద ల పుత్రిక కీర్తన జన్మదిన వేడుకల సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో మహా అన్నదానం నిర్వహించారు. స్వాములకు మహా అన్నదానంతో పాటు పోడిబిక్ష పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు మాణిక్యం బాపూరావు, సాయిని దేశపతి, రాజు, గోపీనాథ్, యాదగిరి, ఏదుల రమేష్ తో పాటు సిద్ధం శెట్టి రాజు, విజయ్, కిషన్ రెడ్డి, సాయి, రాజ్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ప్రజలు.

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్**



రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యేగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గెలిచి మంగళవారం మొదటి సారి 8ఇంక్లైన్ కాలనికి వచ్చిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి, వారి సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అల్లూరు హనుమాన్ దేవాలయం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులను. టిచర్లను కలిసి పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడామే నా లక్షమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలల్లో రెండు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందాని అన్నారు. ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంచడం జరిగిందాని,ఆర్.టి.సి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం జరిగిందాని అన్నారు. మిగతా నాలుగు గ్యారంటీలను కూడా అమలు చేస్తామని తెలిపారు. అల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల చుట్టు పహరి గోడ కట్టిస్తానని, మహిళకు ఒక భవనం కూడా కట్టిస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకలను ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు. ప్రజలు గొప్ప తీర్పు ఇచ్చారని, అధిక మెజారిటీతో నన్ను గెలిపించినందుకు ధన్యవాదములు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికి హెడ్ కానిస్టబుల్ గా ప్రమోషన్



కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్19(అక్షరం న్యూస్): సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్స్ సంపత్,మోహన్ ఇద్దరికి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ వచ్చినట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు.డిజిపి నుండి ఉత్తర్వులు జారీ ఐనట్లు ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు.పదోన్నతి పొందిన ఇద్దరినీ మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆరోగ్యం సిబ్బంది,తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లపై దేశం దృష్టి సారించే విధంగా పోరాటం ఉంటుంది



### మా కొలువులు మాకే కావాలి, మా నీళ్లు మాకే కావాలి ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకుంటే జైలుకు పంపిస్తా... ఎంతటి వారినైనా ఉపేక్షించను.. మక్కాన్సింగ్

**జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుల అన్ని డిమాండ్లపై తిరుగులేని పోరాటం చేస్తామని కేంద్ర బలవగాలకు భయపడేది లేదని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ అన్నారు.ఎన్.టి.పి.సి కార్మికులతో మంగళవారం జరిగిన గేట్ మీటింగ్ లో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని కార్మికులను ఉద్దేసించి మాట్లాడుతూ..ఎన్.టి.పి.సి కార్మికుల సమస్యలపై అధికారులతో ఇప్పుడు కోట్లాడుతా, కేంద్ర బలగల కూడా భయపడాల్సిన పనిలేదని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. కార్మికులను వేధించే అధికారులకు తగిన శాస్తి జరుగుతుందని ఆయన హెచ్చరించారు.కార్మికులను పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకురావాలని ఒత్తిడి చేస్తున్నరాని, పోలీస్ వెరిఫికేషన్ ను తొలగించాలని లేని పక్షంలో ఇండస్ట్రీ ఆగిపోతాదాని అధికారులను హెచ్చరించారు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. కార్మికుడి వేషధారణతో వెళ్తే అసెంబ్లీలోకి నన్ను పోలీసులు అడ్డుకుంటే సింగరేణి, ఎన్.టి.పి.సి కార్మికుడిల వారి యొక్క ప్రతిరూపంగా వచ్చిన నా ఆశ, నా ఆయుధం, నేను ఇలానే అసెంబ్లీలోకి వేళ్తానని చెప్పి అసెంబ్లీకి అడుగుపెట్టానని తెలిపారు.అగ్రిమెంట్ అయిన ప్రతి ఒక్కటి అమలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి పట్టాలిపిస్తానని, ఇండ్లు లేని కార్మికులకు ఎన్.టి.పి.సి వద్ద ఉన్న గుట్టపై ఇండ్లు కట్టిస్తానని అన్నారు.రామగుండం నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చుడమే నా లక్షమని పేర్కొన్నారు.ఈ రాష్ట్రంలో రామగుండం వైపు ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు ఇతర రాష్ట్రాల్లో ఉన్న అన్ని పార్టీలు ఒక్కసారిగా రామగుండం వైపు చూసే విధంగా ఒక గొప్ప తీర్పునిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.త్వరలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రజా దర్బార్ నిర్వహిస్తానని, మీ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.ప్రతి ఒక్కరూ గౌరపడే విధంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు.ఏ ఒక్కరికి సమస్య వచ్చిన నాకు చెప్పాలని మీకు అండగా ఉంటానని అన్నారు.ఇ.ఎస్.ఐ హాస్పటల్ నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, ఈ ప్రాంతంలో కట్టిస్తానని అన్నారు.అనంతరం ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలిపాక సుజాత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫ్ పాషా మహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య బెంద్రం రాజిరెడ్డి దీపి బాలరాజు పెంచాల తిరుపతి వెంగళ బాబు అబ్దుల్లా జేఏసీ నాయకులు కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ఎన్.టి.పి.సి జెఏసి నాయకులు చిలుక శంకర్ నాంసాని శంకర్ బి ఎం ఎస్ శ్రీనివాస్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ డిస్ట్రిక్ట్ కెజిబివి గేమ్స్, స్పోర్ట్స్ మీట్



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ – (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మినీ స్టేడియంలో కేజీబీవీ విద్యార్థి నులకు జిల్లాస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ ప్రారంభించారు. క్రీడలు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడతాయని, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని, విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి తద్వారా జాతీయస్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ కేజీబీవీ విద్యార్థినులు చదువులో ఏ విధంగా అయితే ముందంజలో ఉన్నారో ఆటపాటల్లో కూడా అదేవిధంగా రాణించాలని తెలిపారు, ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ గెలుపు ఓటమిల గురించి ఆలోచించకుండా అన్ని రంగాల్లో ముందుకు వెళుతూ అమ్మాయిలు చదవాలి అమ్మాయిలు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి , వార్డ్ కౌన్సిలర్ రాపెల్లి అరుణ లక్ష్మీనారాయణ, డివైఎస్ఓ అజ్మీరా రామదాసు, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజ , మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ రోజా , ఎస్జీఎఫ్ సెక్రెటరీ దేవత ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు, కేజీబీవీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అంతర్గాం మండల అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష సమావేశం

### అవినీతి రహిత పాలన కోసం సహకరించండి నిజాయితీగా పని చేసి, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

**జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

: అంతర్గాం మండల స్థాయి ఉన్నత అధికారులతో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం ఎన్.టి.పి.సి లోని మినిలియం హాల్ లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.. ఈ రివ్యూలో అంతర్గాం ఎం.ఆర్.వో రామోహన్ రావు , ఎం.పి.డి.వో యాదగిరి తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... గత 6నెలలుగా కళ్యాణ లక్ష్మి పెండింగ్ లో ఉన్నయాని వాటిని త్వరగా పూర్తి చేయలని అన్నారు.మన ప్రాంతం నుండి ఇతర ప్రాంతలకు నీళ్లు పోతున్నయాని, రైతు కంటనీరు రాకుండా రైతులకు అండగా ఉండి పని చేయాలని తెలిపారు.. సాగు నీరు త్రాగు నీరు, విద్యుత్ లైట్లు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వర్షలతో రైతులు పండించిన పంటలకు నష్ట జరిగింది, వారికి నష్ట పరిహారం ఇవ్వాలేదాని అన్నారు.రైతులకు నష్టం జరుగకుండా ఉండే విధంగా జాగ్రతలను తీసుకోవాలని తెలిపారు.మహిళలకు ఉపాధి కల్పించే విషయలపై చర్చించారు.రైతులకు కల్లలను ఏర్పాటు చేసి అక్కడ లైట్లు ఏర్పాటు చేసి రైతులకు మరియు క్రీడ మైదానంతో పాటు శుభ కార్యం చేసుకునే విధంగా ఉండాలని తెలిపారు.బండల వాగులో నీరు నింపి



రైతులకు నీళ్లు ఇచ్చేదానిపై అధికారులతో మాట్లాడరు.ఇసుక దోపిడి, బూడిద దోపిడి జరుగకుండ చూడాలని అన్నారు.ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ద్యమేజిలను సారి చేసి పంట పొలాలకు నీళ్లను అందజేయాలని అన్నారు.గ్రామాల్లో ఎక్కడ కూడా బెల్ట్ షాప్ లు ఉండకూడదాని తెలిపారు.కంట్రాక్టర్ పని చేయకుంటే బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలిపారు. కార్యాలయంలో ఏ సమస్య ఉన్న నాకు తెలుపాలని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని అధికారులు సన్మానించారు.

# అత్యాచారం కేసులో యువకుడికి జీవిత ఖైదు..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్19/ అక్షరం న్యూస్ :/ చిన్నారి పై అత్యాచారం కేసులో యువకుడికి జీవిత ఖైదు వేస్తూ ఖమ్మం జిల్లా న్యాయమూర్తి కే ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లెడు గ్రామానికి చెందిన గుంజగోపి అదే గ్రామానికి చెందిన 9సంవత్సరాల వయసు గల చిన్నారి తన తమ్ముడితో కలిసి డాబాపై ఆడుకుంటుండగా అత్యాచారం చేశాడు. ఆ సమయంలో బాలిక తమ్ముడిని కిందికి పంపాడు. దాంతో బాధితురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ లో ఫోక్స్ చట్టం కింద 11వ తేదీ ఏప్రిల్ 2020 న పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ జరిపిన అనంతరం నిందితునిపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదీ తో పాటు 55 వేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఉమాదేవి తీర్పు చెప్పారు. ప్రభుత్వం తరపున ప్రత్యేక ప్రభుత్వం ప్రాసిక్యూటర్ పసుపులేటి శ్రీనివాస్ వాదనలు వినిపించగా లైజెన ఆఫీసర్లు బద్రి నాయక్ మోహన్ రావు నాగేశ్వరరావు కోర్టు కానిస్టేబుల్ చిట్టిబాబు భద్రాది సహకరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/డిసెంబర్ 19**

సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ : సుజాతనగర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుజిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు డి సి ఓ ఎన్. వెంకటేశ్వర్లు సొసైటీ డైరెక్టర్ జగన్ ఎమ్మార్వో శిరీష ఎంపీడీవో వెంకటలక్ష్మి ఏవో నర్మదాసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తెలంగాణ ప్రదేశ్ కమిటీ సభ్యులు నాగ సీతారాములు ఎంపీటీసీ బత్తుల మానస పెద్దమల్ల శోభారాణి మూడు గణేష్ సర్పంచులు శ్రీకా కృష్ణవేణి, బండి రమేష్ సొసైటీ డైరెక్టర్లు అమృతారావు పోటు వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి దస్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి శేఖర్ సిపిఐ నాయకులు కుమారి హనుమంతరావు వేల్పుల భాస్కర్ జక్కుల రాములు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మలిదశ ఉద్యమకారులు



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 19/అక్షరం న్యూస్:-**

మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ను తన క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మురళి నాయక్ మానుకోటకు ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల అభినందనలు తెలియజేస్తూ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొలిపాక వెంకన్న మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులను విస్మరించాయని గుర్తు చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్,గాండ్ల మలెందర్,వెం నర్సింహారెడ్డి,సోమారపు వెంకటయ్య,యాకయ్య తదితరులు పాల్గొన్నారు...

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 19 అక్షరం న్యూస్ :/**

సుజాతనగర్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ సొసైటీ చైర్మన్ మండేవీరహనుమంతరావు డి సి ఓ ఎన్. వెంకటేశ్వర్లు సొసైటీ డైరెక్టర్ జగన్ ఎమ్మార్వో శిరీష ఎంపీడీవో వెంకటలక్ష్మి ఏవో నర్మదా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు నాగ సీతారాములు ఎంపీటీసీ బత్తుల మానస పెద్దమల్ల శోభారాణి, మూడు గణేష్ సర్పంచులు శ్రీకా కృష్ణవేణి బండి రమేష్ సొసైటీ డైరెక్టర్లు అమృతారావు పోటు వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి దస్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి శేఖర్ సిపిఐ నాయకులు కుమారి హనుమంతరావు వేల్పుల భాస్కర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

### - ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న...



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 19/అక్షరం న్యూస్:-**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వేల్పుల వెంకన్న ఆధ్వర్యంలో ఎంసిపిఐయు,ఏఐసిటియు ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ.. అనేక సంవత్సరాల నుండి కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వాలు మాత్రం విద్యార్థులను చిన్న చూపు చూడడం వల్ల డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలిపోయిందన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన కేసముద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదన్నారు.ఇదే అదునుగా కేసముద్రం చుట్టుపక్కల పట్టణాలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుండి వేలకు వేలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా విద్యార్థుల జీవితాలను దృష్టిలో ఉంచుకొని వారు పై చదువులకు వెళ్లే విధంగా కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జాటోత్ బిచ్చ నాయక్,రమణ బోయిన సురేష్,రాస ఉప్పలయ్య, నాగయ్య,వెంకన్న,రమేష్,మల్లయ్య,శ్రీను,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు....

# అత్యంత వేగంగా 300 బిలియన్ యూనిట్ల ఉత్పత్తిని సాధించిన ఎన్టీపీసీ

### ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు నిబద్ధత



**జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతదేశ విద్యుత్ రంగా రారాజు ఎన్టిపిసి లిమిటెడ్ మరోసారి కొత్త విద్యుత్ ఉత్పత్తి రికార్డు సాధించింది. 2003 క్యాలెండర్ ఇయర్ లో గత ఏడాది కన్నా 18 రోజుల ముందే 300 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి సరికొత్త రికార్డు సృష్టించింది.ఎన్టీపీసీ గ్రూప్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2023 డిసెంబర్ 18న అత్యంత వేగంగా 300 బిలియన్ యూనిట్ల ఉత్పత్తిని సాధించింది. ఈ మైలురాయిని కేవలం 262 రోజుల్లో సాధించారు. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 18 రోజుల ముందుగానే. 2022-23లో, కంపెనీ 5 జనవరి 2023న 300 బిలియన్ యూనిట్లు ఉత్పత్తిని అధిగమించింది. స్వతంత్ర ప్రాతిపదికన, 2023-24లో స్టేషన్ల నుండి 256 %దీఖ% ఉత్పత్తి నమోదు చేయబడింది.విద్యుదుత్పత్తితో పాటు, ఎన్టిపిసి ఇ-మొబిలిటీ, వేస్ట్-టు-ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ సొల్యూషన్స్‌తో సహా పలు కొత్త వ్యాపార రంగాలలోకి ప్రవేశించింది మరియు కేంద్ర పాలిత ప్రాంతాల విద్యుత్ పంపిణీకి బిడ్డింగ్‌లో పాల్గొంది.ఎన్టీపీసీభారతదేశం యొక్క అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పవర్ యుటిలిటీ. ఇది దేశ విద్యుత్ అవసరాలలో 1/4 వంతును అందిస్తుంది. థర్మల్, హైడ్రో, సోలార్ మరియు పవన విద్యుత్ ప్లాంట్ల యొక్క విభిన్న పోర్ట్‌ఫోలియోతో, ఎన్టీపీసీ నమ్మకమైన, సరసమైన మరియు స్థిరమైన విద్యుత్తును దేశానికి అందించడానికి అంకితం చేయబడింది. సంస్థ ఉత్తమ విధానాలను అవలంబించడానికి, కొత్త రికార్డులు సృష్టించడానికి ఎప్పుడు ముందంజలో ఉంటుంది

# నకిలీ విత్తనాలపై సర్కారు సీరియస్, కఠిన చర్యలకు మంత్రి తుమ్మల ఆదేశం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ :/**

రాష్ట్రంలో రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విత్తన సరఫరా తెలంగాణ విత్తన రంగ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలు సరఫరా లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నకిలీ విత్తనాల వల్ల రైతులకు ఏదైనా నష్టం జరిగితే విత్తన కంపెనీలే తగిన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సీజన్లో రైతులకు విత్తన సరఫరాపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా పత్తి మొక్కజొన్న విత్తనాల సరఫరా పై చర్చించారు. అదేవిధంగా రైతులకు విత్తనాల విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. విత్తన సరఫరా విషయంలో తెలంగాణ రైతులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నూతన కంపెనీల ప్రతినిధులకు సూచించారు. ఆ తర్వాతే ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసుకోవాలని కంపెనీలకు మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ విత్తన రంగా అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తుమ్మల తెలిపారు ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు విత్తన కంపెనీల ప్రతినిధులు విత్తన ధ్రువీకరణ విత్తనావృద్ధి సంస్థ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# బడికి హాజరు కాని పిల్లల వివరాల సేకరణ

**జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పాఠశాల కు ప్రభుత్వ ఆదేశానుసారం బడి బయటి పిల్లల వివరాలు సేకరించడం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారము రామగుండం మండలంలోని మల్కాపూర్, నరసాలపల్లి గ్రామంలో 6 నుండి 14 మరియు 15 నుండి 19 వయసు గల విద్యార్థులు వరుసగా 30 రోజులు బడికి వెళ్లకుండా మరియు అసలే బడికి వెళ్లకుండా ఉంటున్న విద్యార్థుల వివరాలు సేకరించడం జరిగింది.ఈ ప్రాంతంలో ఇటువంటి విద్యార్థులు ఉన్నచో మా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా రామ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమం జనవరి 10-2024 వరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ సర్వే లో మల్కాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 19( అక్షరం న్యూస్ )**



గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కొత్తింటి బాలమణి- వెంకట్ రెడ్డి ల కుమారుడు సందీప్ రెడ్డి -భావనల వివాహం ఆదివారం రోజున జరగగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ,జడ్పిటిసి కొమిరిశెట్టి విజయ, దమ్మన్నపేట సర్పంచ్ సర్పంచ్ సిరిగిరి లక్ష్మి, సేవాలాల్ తండా సర్పంచ్ బాల్య నాయక్,ఎంపీటీసీ మూడ్ కవిత,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి హనుమంత్ రెడ్డి,కొమిరిశెట్టి లక్ష్మణ్ వంగ సురేందర్ రెడ్డి,నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఓ లక్ష్యంతో చదవాలి

### డాక్టర్ మట్టా రాగమయ దయానంద్.

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్:/ విద్యార్థినీ విద్యార్థులు చిన్న వయసులోనే లక్ష్యాలను ఎంచుకొని చదువులలో రాణించాలని సత్తుపల్లి శాసనసభ సభ్యులు డాక్టర్ మట్టా రాగమయ దయానంద అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణం పరిధిలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సమాజం పట్ల అవగాహన కలిగి చదువులో మంచిగా రానించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మొబైల్ వాడకం తగ్గించుకోవాలని కోరారు. వసతి గృహాలు ఎలాంటి అసౌకర్యాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం తరగతి గదిలను మధ్యాహ్నం భోజనం శాలలను టాయిలెట్ తాగునీరు వసతి పాఠశాల విద్యార్థులు హాజరు పట్టిక వివరాలను ప్రధానోపాధ్యాయులును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంతర్గాం మండల అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రివ్యూ

- ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించను.
- నిజాయితీగా పని చేసి,ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలి.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 19/ అక్షరం న్యూస్:** అంతర్గాం మండల స్థాయి ఉన్నత అధికారులతో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం ఎన్.టి.పి.సి లోని మినిలియం హాల్ లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ రివ్యూలో అంతర్గాం ఎం.ఆర్.వో రామోహన్ రావు , ఎం.పి.డి.వో యాదగిరి తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గత 6 నెలలుగా కళ్యాణ లక్ష్మి పెండింగ్ లో ఉన్నయని వాటిని త్వరగా పూర్తి చేయలని అన్నారు.మన ప్రాంతం నుండి ఇతర ప్రాంతలకు నీళ్లు పోతున్నయాని రైతు కంటనీరు రాకుండా రైతులకు అండగా ఉండి పని చేయాలని తెలిపారు.సాగు నీరు త్రాగు నీరు, విద్యుత్ లైట్లు, రోడ్లు సమస్యలను పరిష్కరించాలని అన్నారు.వర్షలతో రైతులు పండించిన పంటలకు నష్ట జరిగింది,వారికి నష్ట పరిహారం ఇవ్వాలేదా అన్నారు. రైతులకు నష్టం జరుగకుండా ఉండే విధంగా జాగ్రత లను తీసుకోవాలని తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించే విషయలపై చర్చించారు. రైతులకు కల్లలను ఏర్పాటు చేసి అక్కడ లైట్లు ఏర్పాటు



చేసి రైతులకు,క్రీడ మైదానంతో పాటు శుభ కార్యం చేసుకునే విధంగా ఉండాలని తెలిపారు. బండల వాగులో నీరు నింపి రైతులకు నీళ్ల ఇచ్చేదాని పై అధికారులతో మాట్లాడారు.ఇసుక దోపిడి,బూడిద దోపిడి జరుగకుండ చూడాలని అన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ధ్యమేజిలను సరి చేసి పంట పొలాలకు నీళ్లను అందజేయాలని అన్నారు.గ్రామాల్లో



ఎక్కడ కూడా బెల్ట్ షాప్ లు ఉండకూడదని తెలిపారు. కంట్రాక్టర్ పని చేయకుంటే బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలిపారు.కార్యాలయంలో ఏ సమస్య ఉన్న నాకు తెలుపాలని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని అధికారులు సన్మానించారు.

## నిజాయితీగా పోరాడే విప్లవ సంఘాలను ఆదరించండి

- కార్మిక వర్గానికి విప్లవ కార్మిక సంఘాల జేఏసీ నేతల పిలుపు
- ఏఐఎఫ్టీయు రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు విమలక్క
- గోదావరి లోయ బొగ్గు ఘని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.విశ్వనాథ్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 19/అక్షరం న్యూస్:** రామగుండం డివిజన్ వన్ జీడికే 11ఇంక్లైన్ లో మంగళవారం విప్లవ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ముఖ్య వక్తలుగా హాజరైన కామ్రేడ్ విమలక్క, కే.విశ్వనాథ్,ఎం దుర్గయ్య లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని సమాధి చేయ చూస్తున్నాయని, మరొక పక్క సింగరేణి యాజమాన్యం కార్మికులు కష్టపడి తెచ్చిన లాభాలను కార్పొరేట్ శక్తులకు అట్లాగే సింగరేణిలోని నాలుగు బ్లాకులను ప్రైవేట్ పరం చేయడానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నందని, బొగ్గు బాయిల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్యవర్గం పోరాడాల్సిన అవసరం ఉందని వారన్నారు. సింగరేణి యాజమాన్యం ప్రతి ఏటా కార్మికుల శ్రేయస్సు కోసం 200 కోట్ల రూపాయలు నిధులను కేటాయిస్తుందని. ఆ నిధులను కార్మిక ల కోసం ఖర్చు పెట్టకుండా అధికారులు అప్పనంగా మింగేస్తున్నారని,వారు అన్నారు. అట్లాగే ఇవాళ జాతీయ కార్మిక సంఘాలను గెలిపిస్తే ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేపిస్తామని అంటున్నారు కానీ 2011నవంబర్ లో జాతీయ సంఘాలతో అలవెన్స్ ల పైన టాక్స్ రద్దు చేస్తామని ఒప్పందం చేసున్నారని ఆ ఇప్పటికి అమలు చేయకుండా మళ్ళీ ఎన్నికలు రాగానే టాక్స్ రద్దు చేపిస్తామనడం విడ్డురంగా ఉందని వారు అన్నారు. వెంటనే జాతీయ సంఘాలు,టీబీజీకేఎస్ లాంటి సంఘాలు అన్ని పాలక వర్గా పార్టీలు అని విప్లవ కార్మిక సంఘాలు కలిసి పోటీ చేస్తున్న చక్రం లో సుత్తి గుర్తు కు ఓటు వేసి ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ శేఖర్ మాతంగి రాయమల్లు డి యాకన్న జగదీష్ ఎం రామస్వామి పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ రుసుం సకాలంలో చెల్లించాలి

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 19/అక్షరం న్యూస్:** ట్రేడ్ లైసెన్స్ రుసు%శీ% సకాలంలో చెల్లించి సహకరించాలని స్థానిక వ్యాపార సంస్థల నిర్వాహకులను రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి హెచ్ నాగేశ్వర్ ఒక ప్రకటనలో కోరారు. గడువు తేదీ లోగా చెల్లించనివారికి జరిమానా విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## -ఆర్ జి1 ఎస్ అండ్ పి సి నుండి ఐ ఎన్ టి యు సి లో చేరికలు.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 19/అక్షరం న్యూస్:**(ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి నాయకత్వం, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వం పై నమ్మకంతో సింగరేణి వ్యాప్తంగా ఐ ఎన్ టి యు సి లో పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆర్ జి-1జనక్ భవన్ లో ఆర్జీ వన్ ఎస్ ఎన్ పి సి పిట్ సెక్రెటరీ కృష్ణ మోహన్, ఈ.రాజేందర్,ఎం. తిరుపతి ఆధ్వర్యంలో 10 మంది ఎస్ అండ్ పి సి ఉద్యోగులు ఐ ఎన్ టి యు సి లో జాయిన్ అయ్యారు. వారిని యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కండువా కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు బ్రాంచ్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఘన సన్మానం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 19/ అక్షరం న్యూస్ :** తెలంగాణ తోలి దళిత స్పీకర్గా నియమితులైన వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్కుమార్ను బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గడ్డం ప్రసాద్కు పూలమాలలు, శాలువాలతో నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్కుమార్, డప్పు నవీన్కుమార్, అంకం శ్రీనివాస్, గణేష్, బాబురావు, కుమార్, మదర్వల్లి, విక్కీ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీని చేసిన ? వర్ధన్నపేట ఎమ్మెల్యే.కే ఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా/వర్ధన్నపేట నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ, కాజీపేట, ఐనవోలు హాసన్ పర్తి మండలాల పరిధి లోని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు హనుమకొండ అంబేద్కర్ భవన్ లో చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంతి ఐపిఎస్ అధికారి కే ఆర్. నాగరాజు అనంతరం సీతంపేట గ్రామంలో విజయోత్సవ ర్యాలీలో భాగంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసేందుకు చాలా ఇబ్బంది పడ్డా ఎమ్మెల్యే. అక్కడే ఉన్న షేక్. ఇంతియాజ్ చూసి చలించిపోయి గ్రామ ప్రజలు కూడా విగ్రహానికి పూలమాల వేసేందుకు చాలా ఇబ్బంది పడుతున్నారని గమనించి మెట్లతో కూడిన నిచ్చెనను తయారుచేసి పెడతానని ప్రజల మధ్యలో ముందుకు రావడం చాలా అభినందనీయం ఇంతియాజ్ ఇంకా ముందు మంచి



పనులు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకోవాలని ఆశిస్తున్నాను అన్నాడు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

- కార్యకర్తల కష్ట ఫలితంతోనే నా విజయం
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 19 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ నాయకులతో పాటు కార్యకర్తలు అంకిత భావంతో పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి బాటలు వేయాల్సిన అవసరం ఉందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన రఘునాథపల్లి,లింగాల పణపురం మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాసనసభ ఎన్నికలలో కార్యకర్తల కృషి ఫలితంతోనే నా విజయం సాధ్యమయిందని, అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకోని తీర్పు నిచ్చారని,ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రజల తీర్పు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఉండాలని ఆశించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, అందుకు మా సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. బహుళ న్యాయకత్వంలోనే బిఆర్ఎస్ కొంత బలహీన పడిందని అన్నారు.ప్రస్తుతం నియోజక వర్గంతో పాటు మండల, గ్రామ స్థాయిలో ఏక నాయకత్వం అవసరం అన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గాన్ని సంపూర్ణ అభివృద్ధి అంకిత భావంతో కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో లింగాల ఘన్పూర్, రఘునాథపల్లి జెడ్పిటిసిలు గుడి వంశీధర్ రెడ్డి, బొల్లం మణికంఠ (అజయ్), ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, చేబెల్లి సంపత్, నాయకులు వారాల రమేష్, పెండ్లి మల్లారెడ్డి, గొరిగే రవి, చెంచు రమేష్, మహమ్మద్ బాసూమియా, ఎదునూరి గట్టేషం,మంజుల, దొనికల రమాదేవి, మడ్లపల్లి సునీత, తిప్పారపు రమ్య, లోనే శ్రావణ్, జిట్ట వీరస్వామి,సురేందర్ రెడ్డి,కుర్ర కమలాకర్, నీలా ఆగయ్య, గూడ కిరణ్, ముప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయ్యాలి

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ జిల్లా / పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి వరంగల్ పశ్చిమ లో కుడా, మున్సిపల్, స్మార్ట్ సిటీ పథకాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు.పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించాడు.కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ సమావేశ మందిరంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి మున్సిపల్, కుడా, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కుడా జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ, జనరల్ ఫండ్ తదితర పథకాల కింద కొనసాగుతున్న చేపట్టబోయే అభివృద్ధి పనుల పై సమీక్షించి ఆయా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించాడు. ఈ సందర్భంగా ఆయన కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి మాడవీధుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించాడు.ఈ సమావేశంలో కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, భీమ్రావు సెక్రటరీ మురళి, జిడబ్ల్యూఎంసీ ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఆర్డీవో రమేష్, స్మార్ట్ సిటీ పీఎంఈ ఆనంద్ వోలెటి, రెవెన్యూ పోలీస్ మున్సిపల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## యేసయ్య దీవెనలు మనల్ని కాపాడతాయి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ




**హన్మకొండ జిల్లా / సర్క్యూట్ హౌస్/ అక్షరం న్యూస్:** హన్మకొండ పరిధిలో గల సర్క్యూట్ గెస్ట్ హౌజ్ లో ఉన్న జెరూసలేం చర్చ్ లో పాస్టర్ ఐసక్ అధ్వర్యంలో మేరీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు, ఈ వేడుకలో ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నాడు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి సారిగ వరంగల్ పశ్చిమ నుండి ఎమ్మెల్యే గా గెలిచి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నందుకు గాను రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశాడు. వేడుకలలో పాల్గొన్న వారికి మేరీ క్రిస్మస్ శు భాకాంక్షలు చెప్పాడు. ప్రజలు నామీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు చాల సంతోషంగా ఉందని అందరికి నా కృతజ్ఞతలు అని అన్నారు.తదుపరి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వరంగల్ ఎంపీ ఆస్పిరేంట్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్వర్యంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఎప్పుడు కూడా మీరు ప్రజలలో ఇలాగే ఉండాలనీ ఎవరికీ ఏ సమస్య వచ్చిన మనకు అండగా నాయిని అన్న ఉన్నారని రామకృష్ణ అన్నాడు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇసాక్,మైనారిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఇమ్మన్యులే, పాస్టర్ జోయెల్ పాస్టర్ కోర్నెల్, డాక్టర్ శ్రావణ్ కాలేబ్ తదితరులు పాల్గోన్నారు.

## కార్మికుల హక్కులు సాధించాలంటే ఐఎన్టియుసితోనే సాధ్యం

- సెకరేటరీ జనరల్ జనక్ ప్రసాద్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 19 అక్షరం న్యూస్:** రాబోయే గుర్తింపు ఎన్నికలలో ఐఎన్టీయూసీని భారీ మెజార్టీతో గెలిపించాలని, కార్మికుల హక్కులు సాధించాలంటే ఐఎన్టియుసి తోటే సాధ్యమని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు.. మంగళవారం సింగరేణి ఆర్ జి- ఏరియాలోని ఏ ఎల్ పి గనిపై ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేటు మీటింగ్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు రాబోయే గుర్తింపు ఎన్నికలలో ఐఎన్టీయూసీని భారీ మెజార్టీతో గెలిపించాలని, కార్మికుల హక్కులు సాధించాలంటే ఐఎన్టియుసి తోటే సాధ్యమని ఆయన అన్నారు. అనంతరం వివిధ యూనియన్ల నుండి 50 మంది కార్మికులు ఐ ఎన్ టి సి యూనియన్ లో చేరారు వీరికి జనక్ ప్రసాద్ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు యూనియన్ లో చేరిన వారు ఏఎల్పి మైన్ డెవలప్మెంట్ సెక్షన్ నుండి గడ్డం రాజేష్ ,గౌతమ్ ,సతీష్, అన్వేష్,సుధాకర్,మణికంఠ,శ్రీధర్, సారయ్య ,రాజయ్య,నర్సయ్య,అనుదీప్,సతీష్ బాబు, మనోహర్,శ్రీకాంత్,శంకర్, బబ్లూ, సాయి నాగార్జున, అదేవిధంగా లాంగ్ వాల్ సెక్షన్ నుండి మనోహర్, స్వామి,రామకృష్ణ, వెంకటేష్,రమేష్, సంపత్,మనోహర్,వంశీ అలాగే ప్రిపరేషన్ సెక్షన్ నుండి మహేందర్, బంగారి ఓదెలు,కుమార్,సతీష్, రాంకుమార్,వినాయక్,శ్రీనివాస్,హరీష్,ఆర్ రమేష్, శ్రావణ్,వినయ్,డి రమేష్ ఐ ఎన్ టి సి లో చేరారు. ఈ ద్వార సమావేశంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, ధర్మపురి, సెంట్రల్ నాయకులు పోచయ్య, గడ్డం కృష్ణ, గడ్డం తిరుపతి, వడ్డేపల్లి దాస్, వికాస్, బ్రాంచ్ కార్యదర్శి సాయి కృష్ణ, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కోలా అనిల్, ఫిట్ కార్యదర్శి మండల కొమురయ్య, వెంకటేష్, బత్తుల రమేష్, ప్రేమ్ కుమార్, మహేష్, దేవేందర్, సునీల్, కిషోర్, మహేందర్, నవీన్, సాయికుమార్, విజ్ఞాన, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 19 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం మంగళవారం మండల పరిషత్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ మొగులప్ప హాజరై మాట్లాడారు.1 నవంబర్ 2021 నుండి 31 మార్చి 2023 వరకు మండలంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ వివరాలను సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది. మండలంలో 17 నెలలకు గాను జరిగిన ఉపాధి హామీ పథకంలో 8 కోట్ల 50 లక్షల పనులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఇందులో 1కోటి మెటీరియల్ కాంపొండ్కు ఉపయోగించడం జరిగింది. అదేవిదంగా ఈజీఎస్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లకు గాను ఫీల్డ్ అసిస్టెంట్ నుండి లక్ష రూపాయల రికవరీ చేయడానికి చర్యలు చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, ఎంపీడీవో మహ్మద్ హాషీమ్, అంబుడ్స్మన్ డాక్టర్ గాదపాక రాజు, క్వాలిటీ కంట్రోల్ ఏఈ రాజు వర్ధన్ రెడ్డి, ఈజీఎస్ ఈసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు కొత్త ఓటర్ల నమోదుపై అవగాహన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )డిసెంబరు 19:** బూత్ స్థాయి అధికారులకు కొత్త ఓటర్ల నమోదుపై తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అశోక్, నరేందర్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. కొత్త ఓటర్ల నమోదు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్వోల పాత్ర, వారి విధులు, బిఎల్వో యాప్ వినియోగంపై శిక్షణతో పాటు అవగాహన కల్పించారు. ఈ నెల 21 నుండి 5 జనవరి 2024 వరకు 1 జనవరి 2024 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు మాస్టర్ ట్రైనర్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్, పి.యుగేందర్, ఆర్ ఐ బలరాం, శ్రీనివాస్, సూపర్వైజర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం.



**శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 18(అక్షరం న్యూస్ ):** మండలంలోని వంకాయ గూడెం గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త,గురు స్వామి గాజుల శ్రీనివాస్ స్వగృహంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ ను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి అనేకమంది భక్తులు,దంపతులు,ప్రముఖ వ్యాపారవేతలు వచ్చి స్వామివారిని దర్శించుకొని పులకించి పోయారు.పడిపూజ మహోత్సవంలో స్వామివారికి రంగురంగుల పూల తో అలంకరించడంతో అయ్యప్ప స్వామి భక్తులు దర్శనం ఇచ్చారు.సుమారుగా మూడు గంటలకు పైగా అయ్యప్ప స్వామి మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడంతో హాజరైన అయ్యప్ప స్వామిని దర్శించుకొని టెంకాయలు కొట్టి మొక్కులు అప్పజెప్పారు.అనంతరం మాలదారులకు గాజుల రమాదేవి - శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గాజుల వెంకటేశ్వర్లు,తణుకు ప్రభాకర్, అయ్యప్ప స్వామి భక్తులు,వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎన్ టి పి సి ఏజీఎం విజయ్ కుమార్ సిద్ధర్



**జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ హెచ్ఆర్ విభాగం అడిషనల్ జనరల్ మేనేజర్ విజయ్ కుమార్ సిద్ధర్ తన హోదా మరిచిపోయి మానవత్వాన్ని చాటుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారు. క్షణం తీరిక లేకుండా విధుల్లో మునిగిపోయే ఏజీఎం తన కళ్ల ముందే జరిగిన ఒక ప్రమాదాన్ని గుర్తించి రోడ్డుపై పడిపోయిన మనిషికి అండగా నిలిచారు. మంగళవారం మధ్యాహ్నం ఎన్ టి పి సి ప్లాంట్ రోడ్డుపై లూర్తు నగర్ కు చెందిన ఇన్నారెడ్డి తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలై రోడ్డుపై పడిపోయాడు. అప్పుడే ఉద్యోగి వికాస కేంద్రం నుంచి వస్తున్న ఏజీఎం హెచ్ఆర్ ఏజీఎం విజయ్ కుమార్ సిద్ధర్ తన బొలెరో వాహనాన్ని ఆపి వెంటనే 108 కి ఫోన్ చేసి ఎన్టిపిసి పోలీసులకు కూడా సమాచారం అందించారు. తమ సంస్థ సెక్యూరిటీ గార్డెన్ పిలిపించారు రోడ్డుపై వెళ్తున్న వాహనదారులను పాదాచారులను ఆపి తన బొలెరో వాహనంపై ఆస్పత్రికి తీసుకెళ్లాలని ప్రయత్నించగా వెంటనే 108 అంబులెన్స్ రావడంతో ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ లో కొన్ని ఆసుపత్రిలో ఇన్నారెడ్డి చికిత్స పొందుతున్నారు. అడిషనల్ జనరల్ మేనేజర్ స్థాయి అధికారి చాటుకున్న మానవత్వాన్ని పలువురు అభినందిస్తున్నారు .

## యాదవ - కురుమలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి...



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 16 శాతం జనాభా కలిగిన యాదవులకు కాంగ్రెస్ పార్టీ తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక మంత్రి పదవి, ఒక రాజ్యసభ, ఒక లోకసభ, రెండు ఎమ్మెల్సీలు, అయిదు కార్పోరేషన్ పదవులు, అయిదు జిల్లా పరిషత్తు ఛైర్మన్ పదవులు, అయిదు డీసీసీబీ ఛైర్మన్లు, అయిదు డీసీఎంఎస్ ఛైర్మన్ పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిన్న మధ్యాహ్నం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్కుమార్ యాదవ్ ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్లో లంచ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యాదవ్లు హాజరయ్యారు. అదేవిధంగా ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మానిక్ రావ్ ఠాక్రే, సీనియర్ నేత జానారెడ్డి, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జి కార్యదర్శులు రోహిత్ చౌదరి, వీసీ విష్ణునాథ్, మన్సూర్ అలీఖాన్, మహేష్కుమార్ గౌడ్, మధుయాస్కీగౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చరణ్ కౌసిక్యాదవ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, అనిల్కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సంపత్కుమార్, మాజీ మంత్రి షబీర్ అలీ తదితరులు హాజరయ్యారు.

## గుంతలకు మట్టి వేసి రోడ్డును బాగుచేస్తున్న

-తెలుగుదేశం పార్టీ లీడర్ సుధాకర్ గౌడ్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్19/ అక్షరం న్యూస్:** మండల పరిధిలో గుంతలకు మట్టి వేసి రోడ్డు ను బాగుచేస్తున్న తెలుగుదేశం పార్టీ లీడర్ సుధాకర్ గౌడ్. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం చిన్నతంద్రపాడు గ్రామ రోడ్డు ఇసుక టిప్పర్లు ట్రాక్టర్లు తిరగడం వలన గుంతల మయంగా మారింది ఎలక్షన్లో అయిపోయిన కూడ దీనిని పట్టించుకునే వారే కరువయ్యారు దీనితో నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు దీనిపై చిన్న తాంద్రపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ లీడర్ అయినా సుధాకర్ గౌడ్ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ఎన్నోసార్లు రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి వేసి రోడ్డు ను బాగు చేస్తున్నారు ఈ విధానంలోనే మరొకసారి రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి వేస్తూ కనిపించారు.

## ఆరు గారంటీలను ప్రజలకు అందిస్తాం



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 19 :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందిస్తామని జనగామ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జగదీష్ చంద్ర రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని కన్నాయపల్లి,గబ్బెటగ్రామల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, బండి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడులింగాల జగదీష్ చందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అలాగే ఈ పథకాలకు పేద ప్రజలకు చేరవేయడంలో సీఎం రేవంత్ రెడ్డి నిన్న చెప్పినట్లుగానే నియోజకవర్గ ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపూర్ ఇందిర నియోవర్గంలో అన్ని గ్రామాలలో పథకాలు అందజేయడంలో ముందుండి ప్రజలకు చేరవేయుటకు కృషి చేస్తారన్నారు. కాబట్టి స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నట్లయితే పథకాలు పెద్ద సంఖ్యలో గ్రామాలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, అరవింద్ రెడ్డి, కావటి భాస్కర్ యాదవ్, నీలం యువరాజు, సర్పంచ్ జట్టబోయిన రాజు, ఎంపీటీసీలు రచ్చ సోమనాథం, గూడెల్లి శిరీష సురేష్, గూడెల్లి మహేష్, పులి వెంకట్ నర్సు, తాళ్లపల్లి కరుణాకర్, రామాంజనేయులు, నజీర్, ఆక్బాషా, అజ్జ రాజు, యాదగిరి, రమేష్, కాజా, సమ్మయ్య, అమరా బాబు, మునీర్, పగిడి పాల అశోక్, భాష కుమార్, మంతపురి అనిల్, కన్నా సోమయ్య, రామగోని రమేష్, రామగుని భాస్కర్, మంతపురి మైసయ్య, శేరి సోమిరెడ్డి, శేరి యాదిరెడ్డి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు
## జిల్లా ఎస్పీ ఆహ్వానించిన ఆలయ చైర్మన్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్19/అక్షరం న్యూస్:** మండల పరిధిలో శ్రీశ్రీశ్రీ స్వయంభ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప) స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా ఎస్పీ గారిని ఆహ్వానించిన ఆలయ చైర్మన్. మంగళవారం గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గం మల్దకల్ లో త్వరలో జరగబోయే శ్రీశ్రీశ్రీ స్వయంభ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి(తిమ్మప్ప) బ్రహ్మోత్సవాలకు (మల్దకల్ జాతర) కు జిల్లా ఎస్పీ రితిరాజ్ కి స్వామివారి శేషవస్త్రములతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ చైర్మెన్ ప్రహ్లాద రావు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రితి రాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ స్వయంభూ వెంకటేశ్వర స్వామి(తిమ్మప్ప)బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీస్ శాఖ నుండి తమవంతుగా పూర్తిగా సహకరిస్తామని ఆమె తెలియజేశారు. అదేవిధంగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని జిల్లా ఎస్పీ రితిరాజ్ అన్నారు.ఈ సందర్భంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు వెంట చంద్రశేఖర్ రావు ఉన్నారు.

## ఎస్పీ కిరణ్ విద్యార్థిని అభినందించిన
## బ్రైట్ స్టార్ పాఠశాల ప్రిన్సిపాల్ జెపి ఎస్సైరు




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్19/ అక్షరం న్యూస్:** మండల పరిధిలో ఎస్పీ కిరణ్ విద్యార్థిని అభినందించిన బ్రైట్ స్టార్ పాఠశాల ప్రిన్సిపాల్ జెపి ఎస్సైరు.అనంతరం ఖో-ఖో లో రాష్ట్రస్థాయి కి బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థి 67వ ఎస్జిఎఫ్ అండర్ 14 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఖో ఖో కొమరం భీమ్ అసిఫాబాద్ లో డిసెంబర్ 20/2023 నుండి డిసెంబర్/23/203 రాష్ట్రస్థాయి ఖో ఖో టోర్నమెంట్ నిర్వహించబడును బ్రైట్ స్టార్ హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న ఎస్పీ కిరణ్ విద్యార్థి ఎంపిక పట్ల ఎస్పీ కిరణ్ విద్యార్థిని అభినందించిన బ్రైట్ స్టార్ పాఠశాల ప్రిన్సిపాల్ జెపి ఎస్సైరు అభినందించారు. మండల స్థాయి నుండి (ఉత్త నూర్ ఎస్టీ ఆ ర్ మినీ స్టేడియంలో జరిగిన )జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి సెలక్షన్ కం టోర్నమెంట్లో సెలెక్ట్ అయి (ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలు) పాతపాలెంలో నిర్వహించిన జోనల్ లో చక్కటి క్రీడా నే పుణ్యం ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపీ కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సేరు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని క్రీడలు ఆడడం వలన శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం,లీడర్షిప్ క్వాలిటీస్,క్రమశిక్షణ , అలవర్చు కుంటారని తెలియజేశారు. పి దివ్య జ్యోతి క్రీడలను ఉద్దేశించి క్రీడల లో రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి ,అంతర్జాతీయ స్థాయి, పోటీలలో పాల్గొనడం వల్ల పాఠశాలకు తల్లిదండ్రులకు జన్మనిచ్చిన ఊరికి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయని తెలియజేశారు క్రీడాకారుని ఎంపిక కు కృషి చేసిన సుబ్బన్న వ్యాయామ ఉపాధ్యాయుడు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీ కోసం గొల్ల కురుమల నిరసన

- యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేందర్ యాదవ్



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 19 (అక్షరం న్యూస్ ):** రెండవ విడత గొర్రెల కోసం డీడీలు కట్టి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామంలో యాదవులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగాయాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో 61 మంది గొల్ల కురుమలు రెండో విడత గొర్రెల కోసం డీడీలు కట్టి ఆరు నెలలు గడుస్తున్నా గత ప్రభుత్వం, నిర్లక్ష్య ధోరణి వల్ల తమకు గొర్రెల పంపిణీ జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యను పట్టించుకోని న్యాయం చేయాలని,15 రోజుల్లో తమకు గొర్రెలను పంపిణీ చేయాలని కోరారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో గొల్ల కురుమలకు రూ.2లక్షలు,గొల్ల కుర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అంశం ఉన్నాయని గుర్తు చేశారు.ప్రభుత్వం స్పందించి యాదవుల సమస్యలను పట్టించుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే కాంత రావుకు సన్మానం చేసిన మైనారిటీలు



**మద్నూర్ /డిసెంబర్ 19(అక్షరం న్యూస్ –కామారెడ్డి ):** మద్నూర్ కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావుకు మండల మైనారిటీ నాయకులు శాలువా, పుష్పగుచ్చం అందించి సన్మానం చేశారు. మంగళవారం రోజున మైథిలి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ విజోత్సవ సభ కార్యక్రమం లో సీనియన్ నాయకుడు బాబు మియా మైనారిటీలు జావీద్ పటేల్, అఫ్రోజ్, అజీమ్, రాజా, ఆహేమద్,ఇస్మాయిల్, తదితరులు మైనారిటీ నాయకులు సభ ప్రాంగణం లో తలకు ముస్లిం టోపీ, శాలువా తో సన్మానం చేసి అభినందించడం జరిగింది. మైనారిటీ నాయకులకు ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలోని మైనారిటీలా యొక్క సమస్యలను పరిష్కరించి మైనారిటీలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## విద్యార్థులకు షూ పంపిణీ




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్19/అక్షరం న్యూస్:** మండల పరిధిలో వన్ ఫోర్ వన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో షూ పంపిణీ. అయిజ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు వన్ ఫోర్ వన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫుట్ బాల్ షూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో మానసిక ఆనందానికి ఆటలు కూడా అంతే ముఖ్యమని,ముందుగా చదువుల్లో పై స్థాయి సాధించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని,మీరు చదువుచున్న పాఠశాలకు,మీ ఊరికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ దాయాల్ మాట్లాడుతూ క్రీడల పరంగా మన దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు క్రీడలలో రాణించాలనే ఉద్దేశ్యంతో ఫుట్ ఫర్ ఆల్ అనే జర్మనీ సంస్థ ఫుట్ బాల్ లను, షూ లను వన్ ఫర్ వన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా అయిజ బాలుర ఉన్నత పాఠశాలకు పంపిణీ చేయడం చాలా ఆనందకరం. మరియు ఫుట్ బాల్ కు ఆటకు ప్రపంచంలోనే పేరు గాంచిన దేశంగా జర్మనీ దేశం విరాజిల్లుతుందని, ప్రపంచంలోనే మేటి ఆటగాళ్లు జర్మనీలో ఉన్నారని అటువంటి జర్మనీ దేశం మిగతా దేశాలకు ఈ ఆటను పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో మన దేశానికి వన్ ఫర్ వన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పేద యువతకు షూ మరియు ఫుట్ బాల్ లను పంపిణీ చేసిన సంస్థ వ్యవస్థాపకులు అధ్యక్షులు సులామితమ్మ,కార్యదర్శి ఈదన్న,మరియు సభ్యులు జయంతుడు మొదలగువారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ ఫర్ వన్ సంస్థ సభ్యులు దేవేందర్, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్,తిమ్మప్ప,లక్ష్మన్న,రాజేశ్వరరెడ్డి,డ్రాయింగ్ మాస్టర్ పరుశరాం మొదలగువారు పాలగిన్నారు.

## ఇ.ఎస్.ఐ డిస్పెన్సరిని సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్ టి పి సి టెంపరరీ టౌన్షిప్ లోని ఇ.ఎస్.ఐ డిస్పెన్సరిని మంగళవారం రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సందర్శించారు. కార్మికులకు ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. మెడిసిన్ స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సరైన వైద్యం అందించాలని మందులు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డిస్పెన్సరి స్టాఫ్ ఎమ్మెల్యే ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి ఆసిఫ్ పాషా నాయకులు కొలిపాక మల్లయ్య సుజాత అహ్మద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** పీకే రామయ్య కాలనీలో మంగళవారం 14 ఫైనాన్స్ 40 లక్షల నిధులతో మిషన్ భగీరథ పైప్ లైన్ ను రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ నాగేశ్వర్ రావు తో పాటు అధికారులు, నాయకులు, కార్పోరేటర్లు ఎన్వి రమణారెడ్డి కొలిపాక సుజాత మడిపల్లి మల్లేష్ కత్తెర మల్ల రమేష్, కళ్యాణ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కులు డిమాండ్లసాదన కోసం కృషి చేస్తాను

- మంచిర్యాల ఎమ్మెల్యే కే.ప్రేమ్ సాగర్రావు





**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు19, (అక్షరం న్యూస్):** జర్నలిస్టుల హక్కులు వాళ్ళయొక్క డిమాండ్లు సాధించడానికి తప్పకుండా కృషి చేస్తానని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.ఆ క్రమంలో చూస్తే..జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సైతం కృషి చేస్తానని ఆయన తెలిపారు.జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల ఆయన సొంత నివాసంలో మంగళవారం టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేలను కలిసి ఆయనకు ఆత్మీయ సన్మానం చేసారు.ఆ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్చం సమర్పించి ఆయనకు ఘనంగా సత్కరించారు.కాగా జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో అన్యాయం జరిగిందని టి యు డబ్ల్యూ జే మంచిర్యాల జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దేగ సత్యం,పింగిలి సంపత్ రెడ్డి,రాష్ట్ర యూనియన్ కార్యవర్గ సభ్యులు రూపురెడ్డి ప్రకాశ్ రెడ్డి,ఐజేయు సభ్యులు కాచం సతీష్,జిల్లా కమిటీ సభ్యులు ఆయనకు విన్నవించారు.ఆ నేపథ్యంలోనే అర్హులైన సీనియర్ జర్నలిస్టులతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు ప్రభుత్వ రుణం ద్వారా గృహ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని కోరారు.ఆ విషయమై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్లమెంటు ఎన్నికలు సమయంలోగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాల విషయంలో న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఆ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు ఆకుల రాజు,కలువల శ్రీనివాస్,ఎర్రం ప్రభాకర్,సాదుల ఉదయ్ కుమార్, సందనగిరి రాజేష్,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వేంకటేశ్వర(తిమ్మప్ప)స్వామి బ్రహ్మోత్సవాలకు



**జోగులాంబ గద్వాల్/అయిజ మండలం/డిసెంబర్19/అక్షరం న్యూస్:** మండల పరిధిలోశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వేంకటేశ్వర(తిమ్మప్ప)స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీశ్రీశ్రీ సుభుదేంద్ర తీర్థ స్వాముల వారిని ఆహ్వానించిన మల్దకల్ దేవాలయ ఆలయ చైర్మన్ ఆపదల మొక్కులవాడు శ్రీశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర(తిమ్మప్ప)స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం మంత్రాలయం రాఘవేంద్ర మఠంలో శ్రీశ్రీశ్రీ సుభుదేంద్ర 1008 తీర్థ స్వాముల వారిని,మల్దకల్ శ్రీకృష్ణ మాన్య పట్వారీ ఆలయ వ్యవస్థాపక వంశీయులు ప్రహ్లాదరావు ఆధ్వర్యంలో మల్దకల్ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రాలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుభుదేంద్ర 1008 తీర్థ స్వాముల వారికి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.ఈ సందర్భంలో ఆలయ చైర్మన్ శ్రీకృష్ణ మాన్య పట్వారీ ప్రహ్లాదరావు ఆలయ చైర్మన్ వెంట శేషదాసుల వంశస్థులుధీరేంద్ర దాసులు,ప్రధాన అర్చకులు పురోహితులు జోషి మధుసుధన్ చారి,వన్నెల్లి మధుసూదన్ చారి,శేషాదాసులు వంశస్థులు ధీరేంద్ర దాసులు,పురోహితులు జోషి మధుసూధన చారి,వన్నెల్లి ప్రహ్లాద చారి ఆధ్వర్యంలో దర్శించుకోవడం జరిగింది.

## ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ శంకుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



**జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో 40 లక్షల రూపాయల కేటాయించి ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ పైప్లైన్ ను మంగళవారం రోజున రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ ఎలక్షన్ ప్రచార సమయములో.రాజ్ ఠాకూర్ అన్న రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీ నీ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం నలభై లక్షల రూపాయలతో మంగళవారం రోజున పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని నూతన సంవత్సరం బహుమతిగా ఇందిరమ్మ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాలని కాంట్రాక్టర్ తిరుపతిని ఆదేశించడం జరిగిందని మల్లేష్ తెలిపారు కొంతమంది నాయకులు అయోమయానికి గురవుతున్నారని ఎవరు కూడా అలాంటి భ్రమలో ఉండకూడదని మా నాయకుడు రామగుండం ఎమ్మెల్యేకి ఇక్కడే మంగళి.చాకిలి సోదరులు మన గోదావరిఖని వాళ్లే ఉన్నారని ఇక్కడే కూరగాయాలతో పాటు ఇక్కడే మటన్. చికెన్. సూపర్ మార్కెట్లో ఉప్పు మిరపకాయలు కూడా ఇక్కడే కొనుక్కుంటారని ఎవరు కూడా ఆందోళన చెందొద్దని లక్ష మంది పైగా రామగుండం ప్రజలతో ముడి వేసిన పేగు బంధం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ అన్నారు గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సిద్ధమవుతుందని ప్రతిరోజు ఎమ్మెల్యే గారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా దర్బార్ నిర్వహిస్తారని ప్రతి ఒక్కరు కూడా మీ యొక్క సమస్యలు నేరుగా వచ్చి ఎమ్మెల్యే గారికి చెప్పుకునే అవకాశం ఉందని మడిపెల్లి మల్లేష్ తెలిపారు. మా ఇందిరమ్మ కాలానికి 15%వ్ర% బడ్జెట్ నుండి 40 లక్షల రూపాయలు మంజూరు చేసిన రామగుండం కమిషనర్ గారికి రామగుండం కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్ గారికి. ఇతర శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కర్పోరేటర్స్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి. పాతపెల్లి. లక్ష్మి ఎల్లయ్య. ఎన్ వి రమణారెడ్డి దీటి బాలరాజు కొలిపాక సుజాత మల్లయ్య. ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా పట్టణ మహిళ అధ్యక్షులు తుం పద్మ.మేకల పోచం యాదవ్. మల్లెత్తుల దేవేందర్ రెడ్డి మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్. రమేష్ మణి. కళ్యాణ్ . నర్మదా తో పాటు ఇందిరమ్మ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాంప్ ఆఫీస్ ను సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ....



**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 19 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారుల తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత తొలిసారిగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును, అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది అన్నారు.గత పాలకుల పాలనలో ప్రభుత్వ ఆస్తులను ఎత్తుకెళ్లి, ధ్వంసం చేయడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును బ్రోకర్ హౌస్ గా మార్చరన్నారు.ఆవు పాలతో శుభ్రం చేసి, సుగంధ దవ్యాలతో హోమం నిర్వహించి, క్యాంప్ ఆఫీస్ ఉన్న చెడ్డ పేరు తొలగించి, క్యాంప్ ఆఫీస్ లోకి ప్రవేశిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహశీల్దార్ కనకయ్య, వివిధ మండలల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్. కాళి ప్రసాద్



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 19,అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గం లోని నడికూడ మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల కృష్ణమూర్తి కుమారుడు ఎరుకల వినయ్ ఇటీవల విద్యుత్ ఘాతంతో మృతిచెందగా మంగళవారం సాయంత్రం పరకాల బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయనతోపాటు బిజెపి నాయకులు ఎరుకల దివాకర్ ,బూత్ అధ్యక్షులు పెండ్లి రవీందర్ ,ఎరుకల శ్రీనివాస్ ,ఎరుకల రాజు ,నల్ల దేవేందర్,గోనె కేశవ్ ,రాజు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర





**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ డిసెంబర్ 19 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డ్ చిన్నబోనాల లో కేంద్ర ప్రభుత్వము తలపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో స్థానిక బిజెపి కౌన్సిలర్ బోల్ల%శీ% నాగరాజు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ మన కేంద్ర ప్రభుత్వం భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన పలు పథకాలు అర్హులైన పేద లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం మరియు తెల్ల రేషన్ కార్డులు ఉన్న పేదలకు ఉచితంగా 6కిలో ల బియ్యాన్ని, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద పేదలకు పని కల్పించారని 15వ ఫైనాన్స్ కింద దేశంలో ప్రతీ గ్రామ పంచాయితీలకు వీధి లైట్స్, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలకు 12లక్షలు, పారిశుధ్యం తదితర పనులకు నిధుల కేటాయింపు, స్వచ్ఛ భారత్,బేటి పడవో భేటీ బచావో అన్నదాతలకు సబ్సిడి పైన రసాయన ఎరువులు,విత్తనాలు అందించారని, ప్రతి అభివృద్ధి పనుల్లో పథకాల్లోనూ కేంద్రం వాటా ఉన్నదని అన్నారు. చిత్ర కళలను ప్రోత్సహించాడని, 370 ఆర్టికల్ రద్దు, భవ్య రామమందిర నిర్మాణ%శీ%, ట్రిపుల్ తలక్, కరోనా టీకాలు కేవలం భారతీయులకే కాకుండా 150 దేశాలకు పంపిణీ వంటి,మరెన్నో కేంద్ర ప్రభుత్వము తలపెట్టిన సంక్షేమ పథకాలను గురించి, ఇటువంటి సమర్థవంతమైన, సుస్థిరమైన పాలన అందించడం, మన ప్రధాని నరేంద్ర మోడీ గారికే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రజలు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు అమలు చేసేలా కృషి చేయాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా/డిసెంబర్19( అక్షరం న్యూస్):** గల్ఫ్ సంఘాల నాయకులతో కలిసి జి డబ్ల్యు ఏసి అధ్యక్షులు దొరికిన కృష్ణ,ఈరోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీజీవన్ రెడ్డి,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మరియు కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావుని కలిసి,వచ్చే బడ్జెట్ సమావేశాలలో గల్ఫ్ సంక్షేమం కోసం నిధులు కేటాయించి ఎన్ఆర్ఐ పాలసీ తో కూడిన గల్ఫ్ బోర్డు అమలు చేసేలా కృషీ చేయాలని విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నో సార్లు గల్ఫ్ సంక్షేమం గురించి శాసన మండలిలో మాట్లాడిన జీవన్ రెడ్డికీ మా గల్ఫ్ కార్మికుల తరపున ధన్యావాదాలు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడటం వేరు, అధికారపక్షం లో ఉన్నప్పుడు మాట్లాడటం చాల గొప్ప విషయం అని ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశర్.అలాగే వేములవాడ ఎమ్మెల్యే .ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారిని కలిసి.. బడుగు బలహీన వర్గాల నుండి ఎమ్మెల్యేగా గెలిచారని అలాగే ప్రభుత్వ విప్ పదవి వరించడంతో శుభాకాంక్షలు తెలియజేసారు.గల్ఫ్ సంక్షేమం కోసం నిధులు కేటాయించేల కృషీ చేయాలని కోరుతూనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మా గల్ఫ్ సమస్యలు చెప్పుకునేలా సహకరించాలని కోరారు,ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి తో గల్ఫ్ సంఘాల సమావేశం ఏర్పాటు చేసేలా కృషీ చేస్తానని హామీ ఇచ్చారని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అదనపు కలెక్టర్ : రాంబాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.19/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ఏరియా కనుక గిరిజనులు మరియు వెనుకబడిన కుటుంబాల బాలికలకు తమ హక్కులు, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత, మానసిక వికాసం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. రాంబాబు తెలిపారు. బాలికల సాధారకత పై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఏజెన్సీలలో ప్రజలు బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు జరిపించడం తమ ఆచారంగా భావిస్తారని, ఆ వివాహాల వల్ల జరిగేనష్టాన్ని వాళ్లకు వివరించాలని, ఆడపిల్లల మానసిక, శారీరక పరిస్థితులపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయని వాళ్లకు చెప్పాలన్నారు. సఖి కేంద్రం సిబ్బంది ప్రతిరోజు ఒక గ్రామానికి వెళ్లి పెద్దలతో పాటు అన్ని రకాల వయసుల ఆడపిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. గ్రామాలలో, ఒంటరి మహిళ లేదా పూర్తిగా తల్లిదండ్రులు లేని పిల్లలు ఈ సమస్యలకు గురవుతున్నారని అన్నారు. అలాంటి పిల్లలను గుర్తించి ప్రభుత్వపరంగా ఏర్పాటైన హాస్టల్స్, గురుకులల్లో వారికి ప్రవేశం కలిగేలా ఏర్పాటు చేయాలన్నారు.ఇందుకుగాను పోలీసు, ఐసిడిఎస్ సిబ్బంది, సఖి కేంద్రం, మెడికల్ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక అధికారి సర్ఫుద్దీన్, కెజిబివి జిసిడిఓ అన్నామణి, షీటీం ఎస్.ఐ.రమాదేవి,సఖి అడ్మిన్ జె.శుభశ్రీ, మెంబర్ సిడబ్ల్యూసి ఎస్ సుమిత్ర దేవి, డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు .

# విద్య వైద్యం మెరుగు కోసం కృషి చేస్తా ఎమ్మెల్యే కాంత రావు



మద్నూర్ /డిసెంబర్ 19(అక్షరం న్యూస్ –కామారెడ్డి )

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు మద్నూర్ మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజున మద్నూర్ మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువ నాయకులు భారీ సంఖ్యలో కాంత రావు విజయ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యకర్తల సమావేశం మైథిలి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కాంత రావు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భగవాన్ తమ్మేవార్ ఫోటో కు పూల మాల వేసి మౌనం పాటించడం జరిగింది. సమావేశం లో ఎమ్మెల్యే కాంత రావు మాట్లాడుతూ జుక్కల్ నియోజక వర్గం ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం నిరంతరం కృషి చేసిన ప్రతి ఒక్కరికి నా ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. గత పాలకుల 15 సంవత్సరాల కాలంలో నియోజక వర్గం ప్రజలకు నిర్లక్ష్య వైఖరి కల్పించడం తో ప్రజలకు అనేక సమస్యలు ఏర్పడటం జరిగిందని తెలిపారు. నియోజక వర్గం అభివృద్ధి కొరకు గ్రామాలకు మౌలిక వసతులు, సదుపాయాలు కలుగేటట్లు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గం లో విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి వహించి గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందె విధంగా ప్రణాళికలు రూపొందించి ప్రవేటు కంటే దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ బడులలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య విద్యార్థులు సులభ పద్ధతులలో నేర్చుకునే విధంగా విద్య అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అమలు చేసి రాష్ట్ర ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అండదండగ ఉన్న వారికి ప్రత్యక గుర్తింపు పార్టీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బి. ఆర్. ఎస్. పార్టీ నుండి కార్యకర్తలు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగులు పడకుండా ప్రశాంతమైనా వాతావరణం లో ఉండి పార్టీ బలోపేతం తో పాటు గ్రామ స్థాయిలలో ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు, మాజీ జడ్పీటీసీ సాహెబ్ రావు, మాజీ సర్పంచ్ ధరస్వార్ సాయిలు, చౌలవార్ హన్మాండ్లు, రామ్ పటేల్ ( శక్కర్గ ), మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, జావీద్ పటేల్, షేక్ అఫ్రోజ్, గడ్డం లక్ష్మణ్, గంగారాం పటేల్ (సిర్పూర్ ), విట్టల్ గురూజీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి లో ఘనంగా జరిగిన కేంద్రీయ విద్యాలయ క్రీడా వార్షికోత్సవం



జ్యోతి నగర్ డిసెంబర్ 19 పెద్దపల్లిజిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సికేంద్రీయ విద్యాలయం లో మంగళవారం వార్షిక క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మార్కండేయులు సూరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. 4%ఇ%100మీ రిలే రన్నింగ్, 100మీ స్ప్రింట్ ఈవెంట్ ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథి శ్రీ యోగేష్ పర్మార్, కమాండెంట్ జైపూర్ మాట్లాడుతూ "క్రీడలు మన దైనందిన జీవితంలో భాగం కావాలి. మన శారీరక ఆరోగ్యం మరియు మానసిక ఆరోగ్యంలో కూడా క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి." సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విజేతలకు అభినందనలు మరియు పతకాలు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.



# బాంసెఫ్ స్వర్ణోత్సవాలు విజయవంతం చేయండి

- పిపిఐ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు పోతునూరి సత్యనారాయణ.

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 19 (అక్షరం న్యూస్):

బాంసెఫ్ స్వర్ణోత్సవాలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కిసాన్ మహా విద్యాలయం ప్రయాగ్ రాజ్ రోడ్డులో నిర్వహిస్తున్నట్లు పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పోతునూరి సత్యనారాయణ తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. బాంసెఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ... ఈ స్వర్ణోత్సవాలు జాతీయ అధ్యక్షుడు నితిన్ ఘనోర్కర్ ఆధ్వర్యంలో ఈనెల 24న జరుగుతుండగా ముఖ్య అతిథులుగా రిటైర్డ్ డిజిపి సంపత్ కుమార్ పాశ్వాన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆర్ఆర్ పులియా, భారతీయ కిసాన్ యూనియన్ నాయకుడు రాకేష్ టికయాత్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతునూరి సత్యనారాయణతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం రఘు, చొక్కమ్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీలు పరిశీలించిన ఎంపిడిఓ

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 19 (అక్షరం న్యూస్):

భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఇరవై వేల మొక్కలు వివిధ గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీలలో పెంచుతున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. మంగళవారం మండలంలోని ములుకనూరు గ్రామంలోని నర్సరీ, పల్లె పకృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి ఒక్కొక్క నర్సరీలో పదివేలకు తగ్గకుండా మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. మండలంలోని 22 గ్రామాల్లోని నర్సరీలలో వివిధ రకాల పండ్లు, పూల మొక్కల పెంపుకు మట్టి, బ్యాగులు సిద్ధం చేసినట్లు తెలిపారు. మొక్కల పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్ తో పాటు ముల్కనూర్ కార్యనిర్వహణాధికారి జంగం పూర్ణచందర్, ఏపీఓ కుమారస్వామి, క్షేత్ర సహాయకుడు వంగ కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు .





# ఇరు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శ

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ –19 (అక్షరం న్యూస్):

ఇటీవల స్వర్గస్తులైన సిరిసిల్ల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కీర్తిశేషులు తవుటు కనకయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులను కలుసుకొని తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి కనకయ్య చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. అనంతరం 34 వార్డ్ కౌన్సిలర్ సభ్యులు దార్ల కీర్తన – సందీప్ మామ కీర్తిశేషులు దార్ల వీరేశం కుటుంబ సభ్యులను పరామర్శించి కీర్తిశేషులు దార్ల వీరేశం చిత్రపటానికి పూలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.19/ అక్షరం న్యూస్‌బీ 2024 జనవరి 5,6,7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాజమండ్రిలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రికను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు మహాసభల నిర్వాహకులకు కవులకు, కళాకారులకు ఎమ్మెల్యే కూనంనేని అభినందనలు తెలిపారు. ఆ తరువాత అంతర్జాతీయ తెలుగు మహాసభల సంచాలకులు, గజల్ కవి రాజేష్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే మహాసభలలో ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ నిర్వహణలో వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు, కవిసమ్మేళనం, కథా పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు వంటి అనేక కార్యక్రమాలు వుంటాయని, సుమారు 70 దేశాల నుండి ప్రతినిధులు, లక్షలమంది సాహితీ ప్రియులు పాల్గొంటారని, నాలుగు రాష్ట్రాల గవర్నర్లను, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను,మంత్రులను, చలన చిత్ర ప్రముఖులను, సాహితీవేత్తలను ఆహ్వానించామని తెలిపారు. ప్రజలందరూ పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి తూముల శ్రీనివాస్, లఘుచిత్ర దర్శకులు, రచయిత శ్రీ కొత్తపల్లి శేషు, ప్రముఖ కవి నాగులపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ అధికారులది గొప్ప పాత్ర

- నియోజకవర్గం రానున్న కాలంలో పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా విరజిల్లాలి
- పాల్వంచ లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించుటకు న్యాయపరమైన సూచనలు ఇవ్వండి
- నియోజకవర్గ పాలనలో పెద్దన్న పాత్ర పోషిస్తా.అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తా ఎమ్మెల్యే : కూనంనేని





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.19 /అక్షరం న్యూస్

ప్రభుత్వ పాలనలో అధికారులది గొప్ప పాత్ర కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం నాడు కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు కొత్తగూడెం క్లబ్ లో ప్రభుత్వ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయా శాఖల అధికారులు నూతనంగా శాసనసభ్యునిగా ఎన్నికైన సాంబశివరావు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం రెండు పట్టణాలు ఐదు మండలాలుగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు తమ కార్యకలాపాలను నిర్వహించాలని కోరారు. నియోజకవర్గం రానున్న కాలంలో పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా విరజిల్లాలని అన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పుటకు అనువైన ప్రాంతాలను గుర్తించి పరిశ్రమలు నెలకొల్పుటకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతానన్నారు. పాల్వంచ పట్టణం మునిసిపల్ ఎన్నికలు జరగక నేటికీ 21 సంవత్సరాల కాలం పూర్తయిందని, పాల్వంచ మునిసిపల్ ఎన్నికలు త్వరలో జరుగుటకు అధికారులు న్యాయపరమైన సలహాలు సూచనలు ఇస్తూ ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలని చెప్పారు. నియోజకవర్గంలో నిలిచిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను అతి త్వరలో పున ప్రారంభించి ప్రాంత అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ ప్రాంత ప్రజలు తనపై విశ్వసనీయతను ఉంచి జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలనను నియోజకవర్గ ప్రజలకు అందిస్తానని అన్నారు. ఈ ప్రాంతలో కొత్త బొగ్గు బావులను పరిశ్రమలను పాల్వంచలోని స్పాంజ్ ఇలాంటి పరిశ్రమలను పునరుద్ధరించి నిరుద్యోగులకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలను కల్పిస్తానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వంలోని పెద్దలతో సంప్రదింపులు జరిపి తీసుకొస్తానన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చుటలో ప్రభుత్వ అధికారులు ముందంజలో ఉండాలని కోరారు. ప్రజా సమస్యలు వాటిని పరిష్కరించుట కొరకు నియోజకవర్గ అధికారులతో కలసి వారంలో ఒకరోజు తానే స్వయంగా ప్రజా సమస్యల పరిష్కారానికి హాజరవుతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నాగ సీతారాములు, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ సోనా, చుంచుపల్లి ఎంపీపీ శాంతి, సిపిఐ కౌన్సిలర్లు, మండల కార్యదర్శులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు గత ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సరిచేయండి

- కోలిండియా వేతనాలు లేదా జిఓ నెం.22 ప్రకారం వేతనాలు పెంచండి - సమస్యలు పరిష్కరించండి
- ప్రజావాణిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) వినతి.



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 19 అక్షరం న్యూస్: 25,000 మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సరిచేయాలని, వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గారికి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం రోజు హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావ్ పూలే భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో, సింగరేణి లాభాలు గడిరచడంలో కాంట్రాక్టు కార్మికులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, కానీ వారికి వేతనాలు పెంచడంలో, వారి సమస్యలు పరిష్కరిచడంలో గత రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించాయని అన్నారు. కోలిండియాలో కాంట్రాక్టు కార్మికులకు రోజుకు రూ.1,199 లు చెల్లిస్తుంటే సింగరేణిలో మాత్రం కేవలం రూ.504 లు మాత్రమే చెల్లిస్తున్నారని సింగరేణిలో ప్రతి కాంట్రాక్టు కార్మికుడు రోజుకు రూ.695/-లు నెలకు రూ.18,070/-లు నష్టపోతున్నాడని అన్నారు. జీఓ నెం.22 అమలుకు అనుమతి కోసం సింగరేణి యాజమాన్యం గత సంవత్సరం సెప్టెంబర్ 26న రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాసినప్పటికీ గత రాష్ట్ర ప్రభుత్వం స్పందిచలేదని అన్నారు. 2022 సెప్టెంబర్‌లో 18 రోజుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాన్ని సహితం సింగరేణి యాజమాన్యం పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల అడుగడుగునా వివక్షత పాటిస్తున్నదని అన్నారు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోల్ బెల్ట్ పర్యటనలో నేటి ముఖ్యమంత్రి గారు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన అన్యాయాలన్నింటినీ సరిచేస్తున్న ముఖ్యమంత్రి గారు గత ప్రభుత్వం పాలనలో అన్యాయానికి గురైన కాంట్రాక్టు కార్మికులకు కూడా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్పీడీసీఎల్ సి అండ్ ఎం డి కలిసిన ఆర్జీ-3 జీఎం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 19 అక్షరం న్యూస్: ఎన్పీడీసీఎల్ సి అండ్ ఎం డి వరుణ్ రెడ్డి ఐఏఎస్ ని మంగళవారము వరంగల్ లోని కార్యాలయం నందు ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర రావు కలిసి అక్కపెల్లి పునరావాస కేంద్రంలో విద్యుత్ కరణ చేయుట పై చర్చించారు. అక్కపెల్లి పునరావాస కేంద్రంలో విద్యుతీకరణ చేయుట కొరకు పెండింగ్ లో ఉన్నటువంటి పనులను త్వరత గతిన పూర్తి చేయుట కొరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా జీఎం కోరారు. దీనిపై ఎన్పీడీసీఎల్ సి అండ్ ఎండి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేయగా దానికి సంబంధిత ఎన్పీడీసీఎల్ అధికారులు విద్యుదీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్, ఎస్ ఈ ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రెస్క్యూ పోటీల విజేతలను అభినందించిన జిఎంలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 19 అక్షరం న్యూస్: రామగుండం-2 ఏరియా లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో ఈనెల 10 నుండి 15 తారీఖు వరకు నిర్వహించిన, 52వ జాతీయ స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీల్లో పాల్గొని ఓవర్ ఆల్ ఛాంపియన్స్ గా నిలిచిన సింగరేణి బి టీం లో ప్రతిభ చూపిన ఆర్జీ-3 మరియు ఏపీఏ సభ్యులతోపాటు, ఇతర బృందం సభ్యులను ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర రావు, ఏపిఏ జీఎం కె. వెంకటేశ్వర్లు లు మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రెస్క్యూ సిబ్బందికి మంచి గుర్తింపు ఉందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రాజెక్ట్ అధికారి కె. నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సిహెచ్. వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ. రఘురాం, ఫారెస్ట్ డీజీఎం బి. కర్ణ, ఎస్ ఓ యం కె. జనార్ధన్ తదితరులు ఉన్నారు. ఇట్టి పోటీల్లో పాల్గొన్న రెస్క్యూ బృందం సభ్యులు భాస్కర్ రెడ్డి, నవాబ్, మురళి, అనిల్ కుమార్, శ్రీకాంత్, రాకేష్, పవన్, శ్యామ్ లు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 లోగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు చేయాలి

జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్

పెద్దపల్లి , డిసెంబర్ -19 అక్షరం న్యూస్పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ నుండి పై చదువులు చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరం లో పోస్టుమెట్రిక్ (రెన్యువల్/ఫ్రెష్) స్కాలర్షిప్ ల కొరకు డిసెంబర్ 31 లోగా దరఖాస్తు చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. http://telanganaepass.cgg.gov.in ఈ పాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు పత్రాలను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు సమర్పించాలని, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ స్కాలర్షిప్ లు పొందుటకు వీలుగా దరఖాస్తు చేసుకొనుటకు ప్రోత్సహించాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో కోరారు.



## యాదవులు రాజకీయ శక్తిగా ఎదగాలి...

- పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులు కురుమలు మేజర్ గా ఉన్న గ్రామాల్లో సర్పంచి ఎంపీటీసీ ఎంపీపీ జెడ్ పి టి ఎస్ గా పోటీ చేయాలని, స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులతో సఖ్యతగా ఉండి, స్నేహపూర్వకంగా కొట్లాడి టికెట్లు తెచ్చుకుని గెలిచి రాజకీయ శక్తిగా ఎదగాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కల్లూరు మండలం ముచ్చవరం గ్రామం నుండి దాదాపు 100 మంది యాదవులు కామేపల్లి మండలం పండితాపురం చేరుకుని మల్లి బాబు యాదవ్ ని వారి స్వగృహంలో కలిసి గొర్రెల కోసం డీడీలు తీసి రెండు సంవత్సరాల అయిందని, కురుమ యాదవుల మరియు పలు రకాల సమస్యల ను ప్రస్తావించగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గొర్రెల కోసం డీడీలు తీసిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని, ఎవరు ఆందోళన చెందనవసరం లేదని హామీ ఇచ్చారు. గతంలో మన యాదవ పెద్దలు లాగా గొర్రెలు కావాలి బర్రెలు కావాలని కాకుండా బాధ్యతగా మన పిల్లలకు మంచి ఉన్నత విద్యఅందించాలని, అదేవిధంగా ఐక్యతతో వర్గాలకతీతంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎట్టి పరిస్థితులలో పోటీ చేయాలని సూచించారు. ఎందుకంటే గత 40 సంవత్సరాల నుండి కులాలే రాజకీయాలను శాసిస్తున్నాయని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అంతా సంఘటితం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శ్రీరామ రాంబాబు తేలు నాగరాజు, శీ లం జమలయ్య వర్ధ పోయిన పుల్లారావు, ఎనుముల వెంకయ్య శీలం తిరుపతరావు, గోసు నాగయ్య, తేలు రామకృష్ణ, దరగయ్య, గోసు కృష్ణ రాచ బంటి కృష్ణ,తదితర యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కూనంనేని ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎం.డి దావూద్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ డిసెంబర్.19/ అక్షరం న్యూస్‌బీకొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు స్వగృహంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ దావూద్ ఎమ్మెల్యే కూనంనేని ని మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 26 వార్డు కాంగ్రెస్ పార్టీ సినియర్ కార్యకర్తలు ముఖ్య నేతలు ప్రీతాంబరం , హరి ప్రసాద్ పాసి, వినోద్ కుమార్ పాసి ,నరసింహారావు , సయ్యద్ షకీల్, సయ్యద్ నదీమ్, మొహమ్మద్ అజీజ్ ,మహమ్మద్ జాఫర్ పాషా తదితరులు ఉన్నారు.



## రైతులకు విత్తన సరఫరా,తెలంగాణ విత్తన రంగ అభివృద్ధి పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షా సమావేశం...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

మంగళవారం తుమ్మల నాగేశ్వర రావు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత %ం% జౌళి మాత్యులు విత్తన సరఫరా మరియు విత్తన రంగ అభివృద్ధి పై రాష్ట్ర సచివాలయంలో ఉన్నత అధికారులు మరియు విత్తన కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి, వ్యవసాయ శాఖ, విత్తన ధ్రువీకరణ సంస్థ మరియు విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముఖ్యంగా, వచ్చే సీజన్ లో రోజుల్లో రైతులకు విత్తన సరఫరా మరియు నాణ్యమైన విత్తన లభ్యత (ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న) పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అదేవిధంగా, రైతులకు విత్తన లభ్యతలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులను మరియు విత్తన కంపెనీలను ఆదేశించారు.విత్తన సరఫరాలో తెలంగాణ రైతులకు అధికా ప్రాధాన్యత ఇచ్చి, మిగతా విత్తనాలను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసుకోవాలని కంపెనీలకు సూచించారు.అదేవిధంగా, రాష్ట్రంలో నకిలీ విత్తనాల సరఫరా లేకుండా చూడాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నకిలీ విత్తనాల వలన రైతులకు ఏదైనా నష్టం జరిగితే విత్తన కంపెనీలు తగిన నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలీ సూచించారు.ఆదేవిధంగా, తెలంగాణ విత్తన రంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందాని తెలిపారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే నివాసం క్యాంపు కార్యాలయం ఖాళీ

- ఇప్పటికైనా ఎమ్మెల్యే క్యాపు కార్యాలయ లక్ష్యం నెరవేరేనా
- ఎమ్మెల్యే కూనంనేని అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంటారా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.19/ అక్షరం న్యూస్ కొత్తగూడెం ఎమ్మెల్యే నివాసం క్యాపు కార్యాలయం ప్రస్తుతం ఖాళీగా ఉంది. 2019 జూన్ 28 న ఎమ్మెల్యే గా వనమా వెంకటేశ్వరరావు కుటుంభ సమేతంగా లాంఛనంగా గృహప్రవేశం చేశారు. కానీ ఇక్కడ స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు మినహా అధికారిక కార్యక్రమాలు ఎప్పుడూ జరగలేదు. పార్టికి సంబంధించిన ప్రెస్ మిట్లు మాత్రమె నిర్వహించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా పాల్వంచ స్వగృహం నుంచే పరిపాలన సాగించారు. ప్రజలకు పరిపాలనా సౌలభ్యం కోసం అప్పటి తెలంగాణ ప్రభుత్వం నియోజకవర్గానికో ఎమ్మెల్యే నివాసం మరియు క్యాంపు కార్యాలయం నిర్మిచేందుకు శ్రీకారం చుట్టింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను కలుసుకుని తమ ఫిర్యాదులను పరిష్కరించేందుకు నియోజకవర్గం ఎమ్మెల్యే అక్కడే నివాసం ఉండేలా సుమారు500 చదరపు గజాల్లో సుమారు ఒక కోటి రూపాయల వ్యయంతో అన్ని హంగులతో క్యాపు కార్యాలయం ప్రభుత్వం నిర్మించింది. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించారు. ఈ నెల 3న వెలువడిన ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన వనమా, కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతిలో ఓటమి పాలయ్యారు. ఎన్నికల తరువాతి నుంచి ఈ ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం ఖాళీగానే ఉంది. ఇక నూతనం గా ఎన్నికైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారిక క్యాపు కార్యాలయాన్ని ఉపయోగించి ప్రజలకు అందుబాటులో ఉంటారా లేదా అనే ప్రశ్న ప్రజల్లో కలుగుతోంది.ఇక ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో రిపేర్లు జోరుగా నడుస్తున్నాయి.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన అటవీ సంస్థ

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి





మంచిర్యాలబ్యూరో,డిసెంబరు19, (అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని ముదికుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం సాయంత్రం క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది.ఆ క్రమంలో చూస్తే..పాఠశాలలో చదివే విద్యార్థినీ,విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు గాను అటవీ అభివృద్ధి సంస్థ వారు సామాజిక సేవ కింద సంబంధిత కార్యక్రమం చేపట్టారు.ఆ సందర్భంగా విధ్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో కృషి చేయాలని డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి పేర్కొన్నారు.ఆ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణితో పాటు ముదికుంట సర్పంచ్ దూట జ్యోతి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రాజగోపాల్,ప్లాంటేషన్ మేనేజర్ లు జి.సురేష్ కుమార్(మంచిర్యాల రేంజ్ -%×%),ఇ.లక్ష్మణ్(మంచిర్యాల రేంజ్ -%××%),వి.సునీత( బెల్లంపల్లి రేంజ్),పాఠశాల ఉపాధ్యాయులు,వాచర్ లు టి.శంకర్,ఎ.సాయికిరణ్,షాహిద్,తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 19 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా కెమిస్ట్ %ం% డ్రగ్గిస్ట్ అధ్యక్షులు మాదూరి వినోద్ కుమార్, కౌన్సిల్ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలవారీగా బిజెపి కార్యాచరణ



- **ప్రజల్లోకి మరోమారు కమలం నేతలు**
- **లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు**

హైదరాబాద్,డిసెంబర్19 అక్షరం న్యూస్

అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. లోక్‌సబ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ క్రమంలో తెలంగాణపై బిజెపి ప్రత్యేక దృష్టి సారించింది. బండిసంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉన్న జోష్ ఇప్పుడు బిజెపిలో కానరావడం లేదని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమ య్యింది. కనీసం 20 సీట్లు వస్తాయన్న చోట కేవలం 8 సీట్లు మాత్రమే దక్కాయి. అందులో గోషామహల్ రాజాసింగ్ గెలుపు కేవలం ఆయన వ్యక్తిగతంగానే భావించాలి. బిజెపి కోసం ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డి కష్టపడుతున్నట్లు కనిపిస్తున్నా..క్షేత్రస్థాయిలో పని కావడం లేదు. ప్రజలు కూడా పెద్దగా గుర్తించడం లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండిని దింపి కిషన్‌రెడ్డికి పగ్గాలు అప్పగించినా పరిస్థితి మారలేదు. ఎంతగా దూకుడు ప్రదర్శించినా... బిఆర్‌ఎస్ తో పార్టీ మిలాఖత్ అయ్యిందన్న ప్రచారం నుంచి బిజెపి

తప్పించుకోలేక పోయింది. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో అటు బిఆర్‌ఎస్‌ను, ఇటు బిజెపిని దెబ్బకొట్టారు. రెండు పార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసే అన్ని సీట్లు వస్తాయని భావించి భంగపడ్డారు. మోడీ, అమిత్ షా,ఇతర కేంద్రమంత్రులు ఉద్వగపూరిత ప్రసంగాలు చేసినా ..వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని చెప్పినా ఎందుకో అందులో కిక్కులేకుండా పోయింది. తెలంగాణలో అధికారంలోకి వస్తామన్న ఆకాంక్ష నెరవేరలేదు. బండిని ఎందుకు మార్చారన్న ప్రశ్న సామాన్య కార్యకర్తల్లో గట్టిగా వినిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో మరోమారు ఎంపి సీట్లు లక్ష్యంగా బిజెపి కసరత్తుముమ్మరం చేస్తోంది. ప్రధాని మోదీ పాలన, ప్రజల మద్దతుతో తెలంగాణలో బీజేపీ అత్యధిక సీట్లను గెలుస్తుందన్న ధీమాలో ఉన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో బీజేపీ పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. గ్రేటర్‌లోని 24 నియోజక వర్గాల్లో.. గోషామహల్‌లో విజయం సాధించిన పార్టీ పలుచోట్ల ఓట్ల శాతాన్ని పెంచుకుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, సికింద్రాబాద్, చేవెళ్ల లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. వీటిలో సికింద్రాబాద్ బీజేపీ ఖాతాలోనే ఉండగా.. ఆ స్థానాన్ని నిలుపుకోవడం తోపాటు ఈసారి మల్కాజిగిరి నుంచి జెండా ఎగురేయాలని కమలనాథులు కలలు కంటున్నారు.

హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో మజ్లిస్ ఆధిపత్యం ఉండడంతో మిగతా రెండు సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాలు బీజేపీకి కీలకం. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. మల్కాజిగిరి నుంచి గత లోక్‌సభ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావు పోటీ చేసి ఓడిపోయారు. సికింద్రాబాద్, హైదరాబాద్ కంటే ఈసారి మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్‌పై ఎక్కువ మంది అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే టికెట్‌పై కన్నేసిన నాయకులు ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇందులో ఈటెల రాజేందర్, రాంచందర్ రావు తదితరులు ఉన్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలో బీజేపీ ఓటు బ్యాంక్ గణనీయంగా పెరిగింది. దీని పరిధిలో మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, ఎల్బీనగర్, కంటోన్మెంట్, కూకట్‌పల్లి సెగ్మెంట్లు ఉన్నాయి. కూకట్‌పల్లి మినహా మిగతా ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో పోటీ చేసిన బీజేపీ మంచి ఓట్లు రాబట్టింది. ఉప్పల్‌లో 55,427, మేడ్చల్‌లో 50,535, మల్కాజిగిరిలో 47,332, కంటోన్మెంట్‌లో 41,888, ఎల్‌బీనగర్‌లో 89,075, కుత్బుల్లాపూర్‌లో 1,02,423 ఓట్లు బీజేపీ అభ్యర్థులకు వచ్చాయి. ఈ ఆరు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం ఓట్లు 3,86,680. గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 82,398 ఓట్లు అదనం. ఇందులో బీజేపీ పొత్తుతో జనసేన పోటీ చేసిన కూకట్‌పల్లి కాకుండానే మంచి ఆధిక్యతను కనబర్చిందని నాయకులు భావిస్తున్నారు. కూకట్‌పల్లిలో జనసేన అభ్యర్థికి 39,830 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఈసారి మల్కాజిగిరిలో బలమైన అభ్యర్థిని బరిలోకి దించితే సులువుగా గెలుస్తామనే ధీమాతో పార్టీ ఉంది. మల్కాజిగిరి లోక్‌సభ టికెట్ కోసం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ దృష్టి పెట్టారు. ఇటీవల ఆయన అగ్రనేతలను కలిసి మల్కాజిగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు, బీజేపీ సీనియర్ నేత మురళీధర్‌రావు కూడా మల్కాజిగిరి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. పార్టీ ఆదేశిస్తే మల్కాజిగిరి నుంచి పార్లమెంట్‌కు పోటీ చేస్తానని ఆ పార్టీ నేత ఈటల రాజేందర్ ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు అధికార కాంగ్రెస్‌ను ఢీకొని గెలుస్తారా అన్నదే అనుమానాం. ఈ సీటులో సిఎం రేవంత్ రెడ్డి గతంలో ఎంపిగా గెలిచారు. మొత్తంగా బిజెపి మొన్నటి ఓట్లను లెక్కలు వేసుకుని రంగంలోకి దిగాలని చూస్తోంది.

# మరోమారు కోవిడ్ కలకలం

- **కొత్తవేరియంట్‌తో మళ్లీ కేంద్రం అలర్**
- **హెచ్చరికలతో అప్రమత్తం అయిన ప్రభుత్వాలు**
- **మాస్కులు ధరించడం మంచిదని సూచనలు**

హైదరాబాద్,డిసెంబర్19(అక్షరం న్యూస్

మరోమారు కోవిడ్ కలకలం రేపుతోంది. పెరుగుతున్న కేఉలతో భయం వెన్నాడుతోంది. కోవిడ్ విషయంలో రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచనలు,హెచ్చరికలు చేసింది. జెఎన్-1 వేరియంట్ వెలుగు చూడటంతో కేంద్రం అప్రమత్తమైంది. కొవిడ్ లక్షణాలు ఉంటే ఆర్‌టిపిసిఆర్ టెస్టులు చేయాలని ఆదేశించింది. పాజిటివ్ శాంపిళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపాలని ఆదేశించింది. అన్ని రాష్ట్రాలు జిల్లాల్లో పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించింది. భారత్ సహా 38 దేశాల్లో జెఎన్-1 వేరియంట్ ఉందని కేంద్రం పేర్కొంది. అధికారులు అప్రమత్తంగా ఉంటూ కొత్త కేసులపై నిఘా ఉంచాలని తెలిపింది. కేరళ లాంటి రాష్ట్రాల్లో్ కరోనా కేసులు పెరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. సంక్రాంతి పండుగతో పాటు రాష్ట్రాలలో ఫెస్టివల్ సీజన్ ఉండడంతో వైరస్ విజృంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఆసియా దేశాల్లో వేగంగా వ్యాప్తి చెందుతున్న జేఎన్1 వేరియంట్ కేసు కేరళలో ఇటీవల గుర్తించారు. అయితే పొరుగు దేశాలలో వేగంగా కోవిడ్ వ్యాప్తితో పాటు దేశంలోనూ యాక్టివ్ కేసులు పెరగడంతో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ చేసింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్త సబ్ వేరియంట్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్న కేంద్రం సూచనలతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సూచన మేరకు వైద్య శాఖ అప్రమత్తంగా ఉంటూనే,



అన్నిరకాలుగా సంసిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో డిసెంబర్ 8న కొవిడ్ కొత్త సబ్ వేరియంట్ జేఎన్.1 కేసు గుర్తించారు. మరోవైపు పలు రాష్ట్రాల నుంచి అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్లే సమయం ఇది కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దామోదర రాజనర్సిహ సూచించారు. రాబోయే రోజులు పండుగల సీజన్ కావడంతో ప్రజలు శ్వాసకోశ పరిశుభ్రతను పాటించాలని, అవసరమైన మేరకు మాస్కులను ధరించాలని సూచించారు. వృద్ధులు, శ్వాసకోస సంబంధిత సమస్య ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. అవసరమైన ప్రజారోగ్య చర్యలు, ఇతర ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశించారు. కొవిడ్‌ను ఎదుర్కొనేందుకు తెలంగాణ యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందన్నారు. తగినన్ని కోవిడ్19 వ్యాధి నిర్ధారణ పరీక్షలకు కావాల్సిన కిట్స్, చికిత్సకు అవసరమైన మందులు ఆక్సిజన్ అందుబాటులో ఉన్నాయని మంత్రి దామోదర రాజనర్సింహ వివరించారు. కేంద్రం సూచనలతో రాష్ట్ర ప్రజలు ఆందోళన చెందవద్దని, చలికాలం సమస్యలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, సమస్యలు తలెత్తం సహజమేనన్నారు. అయితే కరోనా కేసులు వ్యాప్తి చెందుతున్నందున పరిశుభ్రత పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి సూచించారు. రోనా కొత్త సబ్ వేరియంట్ లక్షణాల్లో జ్వరం, గొంతు నొప్పి, తలనొప్పి. ఇప్పటి వరకూ ఈ వైరస్ సోకిన వాళ్లలో ఈ లక్షణాలు కనిపించాయి. కొందరిలో శ్వాస సంబంధిత సమస్యలు వచ్చాయి. నాలుగైదు రోజుల పాటు ఈ లక్షణాలు కనిపిస్తాయి. రద్దీగా ఉన్న చోటుకు వెళ్తే మాస్కులు ధరించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. మిగతా వైరల్ ఇన్‌ఫెక్షన్లలోనూ ఇవే లక్షణాలు కనిపిస్తున్నాయి. కొత్త వేవ్ వచ్చేస్తోందని భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. పరిశుభ్రత పాటించడం, సోషల్ డిస్టెన్సింగ్, మాస్కులు ధరించడం లాంటి జాగ్రత్తలతో కరోనా కేసులకు చెక్ పెట్టవచ్చునని వైద్యులు అంటున్నారు. శ్వాస సంబంధిత సమస్య అధికమైతే కోవిడ్ టెస్టులు చేపించడం బెటర్. గొంతు నొప్పి మొదలైనట్లుగా ఉంటే గోరువెచ్చని నీటిని తాగాలని, వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు.

# మహిళా విద్యకు సజీవ సాక్షి గోదాదేవి

హైదరాబాద్,డిసెంబర్19అక్షరం న్యూస్

మహిళా విద్యకు సజీవ సాక్షి గోదాదేవి ఆళ్వార్ అంటే మనను ఏలు వారు అని అర్థం. ఆచార్యులై మనను పరిపాలించేవారే మనను విష్ణుపథంలో నడిపే వారని అర్థం. వీరిలో పరమ విష్ణుభక్తులు 12 మంది. పన్నిద్దరాళ్వారులు (12 మంది ఆళ్వారులు) అంటారు. ఈ ఆళ్వారులలో చాలామంది వైష్ణవ కులంలో పుట్టిన వారు కాదు. కులబేధాలను పాటించని మతం వైష్ణవం, విశిష్టాద్వైతం. వారిలో తండ్రీకూతుళ్లు పెరియాళ్వారు (పెద్ద ఆళ్వార్) శ్రీవిష్ణుచిత్తులు, గోద ఉన్నారు. 12 మందిలో స్త్రీమూర్తి ఈమె ఒక్కరే. స్త్రీలు చదువుకోరాదనే వాదనలు చెల్లవనడానికి 12 వందల సంవత్సరాల నాటి సజీవ సాక్ష్యం గోదాదేవి. చదువు జ్ఞానం అందరిదీ అని చెప్పడానికి ఈనాటికీ నిలిచి ఉన్న చిరంజీవ సాక్ష్యం తిరుప్పావై. తులసీ వనంలో పుట్టి విష్ణుచిత్తుని నారాయణ కీర్తనలు మంత్రాలు వింటూ పూజల్లో వెంటనడుస్తూ



గోదాదేవి ఎదిగింది. నారాయణుని లీలలను తండ్రి వివరిస్తుంటే విని, అతడే తన భర్త అని ఏనాడో నిశ్చయించు కున్నది. అటువంటి శక్తి సంపన్నురాలు ..మన గోదాదేవి ..ఆండాళ్ తల్లి ..అనుసరించిన భక్తి మార్గాన్ని.. ఈ ధనుర్మాస వ్రత సమయంలో త్రికరణ శుద్ధితో అనుసరించాలి. మానవ జన్మ దేవదేవుని ప్రాప్తి కోసం నిర్దేశితమైంది. ఆ భగవత్ ప్రాప్తి ఎక్కడో కాదు, ఈ భూమిపైనే! భక్తి ప్రపత్తి, ఆరాధన, ఆర్తి కలగలిపి సేవిస్తే భగవంతుడు మానవులకు ప్రాప్తిస్తాడని ఎందరో విశ్వసిస్తారు. ఆ ప్రాప్తిని అనుభవించి ఆ అనుభవాన్ని సర్వవ్యాప్తం చేయడమే శరణాగతి. ధనుర్మాస వ్రతం శరణాగతికి ప్రతీక. ఈ మాసంలో ఆండాళ్ బాహ్య అనుభవంతో అంతరనుభవంతో ముప్పై రోజులు తాదాత్మ్యం చెందుతూ పాశురాలను (కీర్తనలను) గానం చేసింది. సత్సంగం వల్ల భగవత్సంగం ప్రాప్తిస్తుందని ఈ పాశురాల గీత మాలిక తిరుప్పావై నిరూపిస్తుంది.

## విపక్షాలు ఫ్రస్టేషన్‌లో ఉన్నాయి

- **వచ్చే ఎన్నికల్లో వారి సంఖ్యమరింత తగ్గడం ఖాయం**
- **బిజెపి పార్లమెంటరీ పార్టీ భేటీలో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,డిసెంబర్19(అక్షరం న్యూస్):

ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ప్రతిపక్షాలు నిరాశ నిస్పృహలోకి వెళ్లాయని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఈ నిస్పృహతోనే ఆ పార్టీలు పార్లమెంటులో గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్నాయన్నారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ భేటీలో మోదీ ప్రతిపక్షాలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష పార్టీల ఈ తరహా ప్రవర్తన వల్ల రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వాళ్ల నంబర్లు మరింత దిగజారుతాయని,బీజేపీ మరిన్ని సీట్లు గెలుచుకుంటుందన్నారు. కాగా, పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్‌తోనే ఆపార్టీలు పార్లమెంట్ సెషన్‌ను అడ్డుకుంటుండడంతో సభలో వాయిదాల పర్వం కొనసాగుతోంది. మరోపక్క పార్లమెంట్‌లో కీలక బిల్లులు ప్రవేశపెట్టేందుకు కేంద్రం యోచిస్తోంది.

## తెలంగాణ పరిస్థితి కూడా ఇంతేనా

- **హామీలు గుప్పించి మోసం చేస్తారా**
- **కర్నాటక సిఎం వ్యాఖ్యలపై కెటిఆర్ ట్వీట్**

హైదరాబాద్,డిసెంబర్19అక్షరం న్యూస్):

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ యుద్దానికి దిగుతోంది. ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ బీఆర్‌ఎస్ నేతలు పట్టుబడుతున్నారు. రాష్ట్రంలో అప్పులు ఉన్నాయంటూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సాకులు చెబుతున్నారంటూ గులాబీ నేతలు ఇప్పటికే విరుచుకుపడుతున్నారు. ఇప్పుడు తాజాగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్. రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'ఎన్నికల హామీల అమలుకు డబ్బు లేదని కర్ణాటక సీఎం అన్నారు. ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన తెలంగాణలో కూడా భవిష్యత్తులో ఇదే జరుగుతుందా? విపరీతమైన ప్రకటనలు హామీలు ఇచ్చేముందు మీకు కనీసం ఆర్థిక పరిస్థతిపై పరిశోధన ప్రణాళిక ఉండదా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినంత మాత్రాన ఫ్రీగా ఇవ్వాలా అని కర్నాటక సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీలో పేర్కొన్న వీడియోను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఇవాళ రీట్వీట్ చేశారు. ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు డబ్బులు లేవని కర్నాటక సీఎం అసెంబ్లీ వేదికగా తేల్చి చెప్పారు. ఆ ప్రసంగానికి చెందిన వీడియోను ఉత్తరాంధ్ర నౌ అనే సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టును ఎమ్మెల్యే కేటీఆర్ రీట్వీట్ చేస్తూ కొన్ని ప్రశలు లేవనెత్తారు. ఎన్నికల వాగ్దానాలను, గ్యారెంటీలను నెరవేర్చేందుకు డబ్బు లేదని కర్నాటక సీఎం అంటున్నారని కేటీఆర్ తన ఎక్స్ పోస్టులో విమర్శించారు. తెలంగాణ భవిష్యత్తు కూడా ఇలాగే ఉండబోతుందా అని కూడా ఆయన ప్రశ్నించారు. కపట వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసినట్లు ఆయన ఆరోపించారు. ఏమాత్రం పరిశోధన చేయకుండా మోసపూరిత వాగ్దానాలను ఎలా ఇస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. ఎటువంటి ఎ÷-లానింగ్ లేకుండానే విపరీతమైన ప్రకటనలు ఎలా చేస్తారని ఆయన తన ఎక్స్ పోస్టులో నిలదీశారు. డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని, ఎన్నికల్లో వాగ్దానం చేసింది కరెక్టే అని, కానీ అన్ని వాగ్దానాలను పూర్తి చేయలేమని కర్నాటక సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీలో తెలిపారు.

## ఢిల్లీకి చేరిన సిఎం రేవత్

- **ప్రధాని అపాయింట్‌మెంట్ కోరిన సిఎం**

న్యూఢిల్లీ,డిసెంబర్19అక్షరం న్యూస్):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీల ఎంపిక సహా పార్లమెంటు ఎన్నికల్లో వ్యవహరించాల్సిన అంశాలపై చర్చించనున్నారు. సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ పీఏసీ చేసిన తీర్మానాన్ని అధిష్ఠానానికి అందించనున్నారు. అలాగే, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, తదితర అంశాలపైనా కేంద్రంలోని ముఖ్యులను కలిసి వారితో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటన ముగించుకుని సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వస్తారు.

## కుటుంబ సభ్యులు హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

హైదరాబాద్,డిసెంబర్19అక్షరం న్యూస్):

జిల్లాలో సంచలనం రేపిన ఆరు హత్యల కేసులో నిందితుడు గొల్ల ప్రశాంత్‌తో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని ప్రశాంత్ గ్యాంగ్ దారుణంగా హత్య చేసింది. మాక్లూర్‌కు చెందిన తన మిత్రుడు ప్రసాద్‌తో పాటు భార్య రమణి, ఇద్దరు పిల్లలు చైత్రిక, చైత్రిక్, చెల్లెల్లు స్వప్న, స్రవంతిలను ప్రశాంత్ చంపేశాడు. ప్రసాద్ ఇంటిని సొంతం చేసుకునేందుకు నిందితుడి గ్యాంగ్ ఈ వరుస హత్యలకు పాల్పడింది. ప్రశాంత్ రాజకీయ అండదండలతో భూ వివాదాలు, సెటిల్‌మెంట్లు చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రసాద్‌కు చెందిన ఇంటిపై కన్ను పడగా.. దానిని సొంతం చేసుకునేందుకు ప్రశాంత్ ఇంత దారుణంగా ఆరుగురిని హతమార్చాడు. కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించనున్నారు.

## కొత్త సంవత్సర వేడుకలు

- **డ్రగ్స్ సరఫరాలపై పోలీసుల దృష్టి**

**హైదరాబాద్,డిసెంబర్19అక్షరం న్యూస్):**

కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా నగరంలో డ్రగ్స్ సరఫరాపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరాను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే పలుచోట్ల భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. తాజాగా నగరంలో టీఎస్‌ఎన్‌ఏబీ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఏపీకి చెందిన భీమవరం, నెల్లూరు డ్రగ్స్ ముఠాలను అదుపులోకి తీసుకున్నారు. గడిచిన 24 గంటల్లో నగరంలో భారీగా డ్రగ్స్ సీజ్ చేశారు. ఎస్ఆర్ నగర్, చైతన్యపురి, ఫిలింనగర్‌లో పలు ముఠాలను అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ వేడుకలే టార్గెట్ డ్రగ్స్ సరఫరా జరుగుతున్న నేపథ్యంలో మూడు పోలీస్ కమిషనరేట్ పోలీసులు మరింతగా అప్రమత్తమయ్యారు. టీ నాబ్ పోలీస్ ,హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ ,ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి డ్రగ్స్ సరఫరాపై మరింత దృష్టి సారించారు. ప్రధానంగా పబ్బులు, బార్లపై దృష్టి కేంద్రీకరించారు. ఎక్కడెక్కడ ఇది సరఫరా అవుతందో గుర్తించే పనిలో పడ్డారు.

# జ్ఞానవాపి కేసులో ముస్లిం పక్షాలకు ఎదురుదెబ్బ

- విచారణ అర్హ లేదన్న పిటిషన్లు కొట్టివేత
- అలహాబాద్ హైకోర్టు సంచలన నిర్ణయం

అలహాబాద్,డిసెంబర్19 అక్షరం న్యూస్

వారణాసి జ్ఞానవాపి కేసులో ముస్లిం పక్షాలకు అలహాబాద్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జ్ఞానవాపి మసీదు ఉన్న స్థలంలో ఆలయాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వారణాసి కోర్టులో పెండింగ్‌లో ఉన్న సివిల్ దావా విచారణ అర్హతను సవాలు చేస్తూ వచ్చిన మొత్తం ఐదు పిటిషన్‌లపై మంగళవారం విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టం ప్రకారం ఆగష్టు 15, 1947కు ముందు మతపరమైన ప్రదేశాల స్వరూపాన్ని ఉనికిలో ఉన్నట్లుగా మార్చడాన్ని పరిమితం చేస్తుందని అంజుమన్ ఇంతేజామియా మసాజిద్ కమిటీ, యూపి సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ వాదనలు వినిపించింది. కాగా మసీదులో పూజలకు అనుమతించాల్సిందిగా హిందువులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ కొనసాగుతోంది. వారణాసిలోని జ్ఞానవాపి మసీదు, కాశీ విశ్వనాథ్ టెంపుల్ పై ముస్లిం సంఘాలు వేసిన పిటిషన్లపై అలహాబాద్ హైకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. జ్ఞానవాపి మసీదు స్థానంలో గతంలో ఉన్న ఆలయాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వారణాసి కోర్టులో పెండింగ్ లో ఉన్న పిటిషన్ కొట్టేయాలని దాఖలు చేసిన 5 పిటిషన్లను తోసిపుచ్చింది. అలాగే, ఆలయాన్ని పునరుద్ధరించాలని కోరుతున్న సివిల్ పిటిషన్లకు అనుమతి ఇస్తున్నట్లు పేర్కొంటూ, ఈ కేసుకు సంబంధించి విచారణను 6 నెలల్లో పూర్తి చేయాలని వారణాసి కోర్టును ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ మసీదు సంఘాలు వేసిన పిటిషన్లను కొట్టేస్తూ తీర్పు ఇచ్చారు. వారణాసి కోర్టులో ఉన్న పిటిషన్ ను ప్రార్థనా స్థలాల చట్టం - 1991 నిరోధించలేదని స్పష్టం చేశారు. మొఘల్ కాలంలో హిందూ కాశీ విశ్వనాథ ఆలయ స్థానంలో జ్ఞానవాపి మసీదు నిర్మించారని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు వారణాసి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, 2021, ఏప్రిల్ 8న మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఆదేశిస్తూ తీర్పు ఇచ్చింది. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణం మొత్తం కార్బన్ డేటింగ్, ఇతర విధానాల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది. ఈ క్రమంలో చేసిన సర్వేలో ఓ శివలింగం ఆకారం బయటపడింది. అయితే, అది శివలింగం కాదని మసీదు నిర్వాహకులు వాదిస్తున్నారు. అలాగే, సర్వేపై హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ మసీదు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న అంజుమన్ ఇంతేజామియా మసీదు కమిటీ - ఎఐఎం, ఉత్తరప్రదేశ్ సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు అలహాబాద్ హైకోర్టులో 5 పిటిషన్లు దాఖలు చేశాయి. దీనిపై విచారించిన ధర్మాసనం ముస్లిం సంఘాల పిటిషన్లను కొట్టేసింది.

## తోటి విద్యార్థునుల వేధింపులు

### ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్,డిసెంబర్19అక్షరం న్యూస్

విద్యార్థినుల వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థిని మృతి చెందింది. ఈ సంఘటన నాగర్‌కర్నూలు జిల్లా చారకొండ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంఅనూష (23) అనే యువతి రంగారెడ్డి జిల్లా షేర్‌గూడలో ఓ ప్రైవేటు కాలేజీలో బీ ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతోంది. ఆ యువతి హాస్టల్‌లో ఉంటుంది. కాలేజీ, హాస్టల్‌లో తోటి విద్యార్థినులు వేధిస్తున్నారని సోదరుడు విజేందర్ గౌడ్‌కు సమాచారం ఇచ్చింది. విజేందర్ వెంటనే ఆమెను తీసుకొని ఇంటికి వెళ్లిపోయాడు. పొలం దగ్గర పనులు ఉండడంతో తల్లిదండ్రులను వ్యవసాయ బావి దగ్గర తీసుకెళ్లాడు. అనంతరం ఇంటికి వచ్చేసరికి అనూష ఉరేసుకొని కనిపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీరియల్ కిల్లర్ బృందం అరెస్ట్

- ప్రసాద్ కుటుంబం హత్యను ఛేదించిన పోలీసులు
- అప్పులు చెల్లించలేక..ఆస్తి కాజేసే క్రమంలో హత్యలు
- హంతకులను మీడియా ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఎస్పీ సింధుశర్మ



హైదరాబాద్,డిసెంబర్19 అక్షరం న్యూస్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసును కామారెడ్డి పోలీసులు ఛేదించారు. నిందితుడు ప్రశాంత్‌ను కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఎస్పీ పేర్కొన్న వివరాల మేరకు.. ఆర్థిక లావాదేవీలతోనే వరుస హత్యలను నిందితుడు చేసినట్లుగా పేర్కొన్నారు. గతంలో తీసుకున్న అప్పును చెల్లించలేక ప్రసాద్ ను నమ్మబలికి తన ఆస్తులను సైతం కాజేసేందుకు హంతకుడు ప్రశాంత్ కుట్రలకు దిగినట్లుగా తెలిపారు. ప్రసాద్ ఆస్తులను తన పేరిట బదలాయించుకున్న తర్వాత ఆ కుటుంబాన్ని హతం చేస్తే అడిగే వారుండరని భావించి తన తల్లి ఒడ్డెమ్మ సహాయంతో ఇదంతా చేసినట్లుగా ఎస్పీ సింధూ శర్మ చెప్పారు. ప్రధాన నిందితుడు ప్రశాంత్‌తో పాటుగా ఒక మైనర్ బాలుడు, మరో ఇద్దరు నిందితులు బానోతు విష్ణు, బానోతు వంశీలను అరెస్టు చేశారు.వరుస హత్యల కేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ తో సహా మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ నిందితులను మంగళవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఎస్ పి చెప్పిన వివరాల ప్రకారం మాక్లూరు మండలంలోని మదనపల్లి అటవీ ప్రాంతంలో ప్రశాంత్,విష్ణు,వంశీ అనే ముగ్గురు నవంబర్ 29న ప్రసాద్‌ను బండరాళ్లు, కర్రలతో కొట్టి చంపేశారు. తర్వాత ప్రశాంత్.. ప్రసాద్ ఇంటికి వచ్చి అతని భార్య శాన్వికను కలిశాడు. ప్రసాద్ జైలులో ఉన్నాడని, అతన్ని కలుద్దామని తీసుకువెళ్లి, బాసర వంతెన వద్ద వంశీ, విష్ణుల సాయంతో ఆమెను చంపి, గోదావరిలో పడేశారు. అదే రోజు ప్రసాద్ చెల్లెలు శ్రావణికి కూడా మాయమాటలు చెప్పి, వడియారం వద్ద ఆమెను హతమార్చి, మృతదేహాన్ని తగులబెట్టారు.

అంతటితో దుండగులు ఆగలేదు. ప్రసాద్ తల్లిని, పిల్లలను, మరో చెల్లిని కూడా మాయమాటలు చెప్పి నిజామాబాద్ తీసుకువెళ్లారు. డిసెంబర్ 4న పిల్లల్ని చంపి, మృతదేహాలను డోన్ వద్ద నీళ్లలో పడేశారు. డిసెంబర్ 13న ప్రసాద్ చెల్లెలు స్వప్నను సదాశివనగర్ మండలం భూంపల్లి వద్ద హత్య చేసి, మృతదేహాన్ని పెట్రోల్ పోసి కాల్చేశారు. ప్రశాంత్ పై అనుమానం వచ్చి ప్రసాద్ తల్లి సుశీల లాడ్జినుంచి తప్పించుకుని పారిపోయింది. కామారెడ్డి జిల్లా పాల్వంచలో ప్రశాంత్ ను, మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని, ప్రసాద్ కుటుంబ సభ్యుల ఫోన్లను ప్రశాంత్ నుంచి స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ సింధు శర్మ చెప్పారు. ప్రసాద్, అతని భార్య మినహా మిగిలిన మృతదేహాలు లభ్యమయ్యాయని తెలిపారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 44కు ఐదు కిలో మీటర్ల దూరంలో డిసెంబర్ 14న హత్యకు గురైన దివ్యాంగురాలైన ఓ యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. లైంగికదాడి చేసి పెట్రోల్ పోసి నిప్పుపెట్టిన ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. చుట్టుపక్కల సీసీ టీవీలను పరిశీలించగా ఒక అనుమానాస్పద కారును గుర్తించినట్టు తెలిసింది. ఈ కారు నంబర్‌తోపాటు సెల్‌ఫోన్ సిగ్నల్ డాటాను విశ్లేషించగా మాక్లూర్ మండలంలోని ప్రశాంత్ అనే యువకుడికి సంబంధించిన ఆనవాళ్లు బహిర్గతం అయ్యాయి. సదరు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నివ్వెరపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. నిందితుడు చెప్పిన వివరాల మేరకు హత్యా వివరాలు ఇలా ఉన్నాయి. డబ్బులిస్తానని నమ్మబలికి తొలుత రాచర్లకూన ప్రసాద్‌ను ప్రశాంత్ తన వెంట తీసుకెళ్లాడు. డిచ్‌పల్లి హైవే పక్కన హత్య చేశాడు. అక్కడే పూడ్చిపెట్టాడు. ప్రసాద్, అతడి భార్యను పోలీసులు అరెస్టు చేశారని నమ్మబలికి ప్రసాద్ ఇద్దరి చెల్లెళ్లు స్వప్న (దివ్యాంగురాలు), స్రవంతిని వేర్వేరుగా హంతకులు చంపేశారు. ఇందులో ఒకరి మృతదేహం భూంపల్లి శివారులో దొరకడంతోనే ఈ ఘాతుకం వెలుగులోకి వచ్చింది. వరుసగా మొదటి మూడు హత్యలను ప్రశాంత్ ఒక్కడే చేసినట్టుగా తెలుస్తున్నది. మిగిలిన హత్యలను ప్రశాంత్ సన్నిహితులైన మైనర్లు చేసినట్టు సమాచారం. నిందితులను కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. త్వరలోనే పూర్తి వివరాలను పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది. ఆరుగురి హత్య ఉదంతంలో డిసెంబర్ 8న ప్రసాద్ కూతురు చైత్రిక, డిసెంబర్ 5న చేగుంటలో చెల్లెలు స్రవంతి, డిసెంబర్ 14న భూంపల్లిలో మరో చెల్లె స్వప్న (దివ్యాంగురాలు), డిసెంబర్ 18న కుమారుడు చైత్రిక్ మృతదేహాలను నిజామాబాద్ నిర్మల్ సరిహద్దు వద్ద గల సోన్ బ్రిడ్జి దగ్గర పోలీసులు గుర్తించారు. ప్రసాద్, రమణి మృతదేహాలను వెలికి తీసే పనిలో పోలీసులు ఉన్నారు. సీరియల్ కిల్లర్ ప్రశాంత్ వయసు 25 ఏండ్లే. పేద కుటుంబమే అయినా జల్సాలు చేసేవాడు. కొత్త కార్లు, బైక్‌లను కొని గ్రామంలో షో చేస్తుండటంతో కొంత మందిలో అతడిని ఫాలోఅయ్యేవారు. చిన్న వయసులోనే మాయమాటలు చెప్పడంలో ఆరితేరిన ప్రశాంత్‌కు ఇంతకు మునుపు భూ లావాదేవీల విషయంలో పదుల సంఖ్యలో ప్రజలను మోసం చేసిన చరిత్ర ఉన్నది. వ్యవసాయ భూములకు రుణాలు ఇప్పిస్తానంటూ తన పేరిట ఆస్తులను రాయించుకోవడం.. వాటిని వేరే వ్యక్తులకు అమ్మేసి జల్సాలు చేయడం రివాజుగా మారింది. ఎవరైనా ప్రశ్నిస్తే తనకు పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉందంటూ పలువురి ఫొటోలు చూపిస్తూ బెదిరింపులకు దిగడం పరిపాటిగా మారింది. మొన్నటి వరకు సైకిల్ కూడా లేని వ్యక్తి ఒక్కసారిగా కొత్త కారు, హైఫై సోకులను చూసి అమాయకులు అతడి బుట్టలో పడిపోయారు. ఇలా చాలా మంది మోసపోయి లబోదిబోమనగా ప్రసాద్ కుటుంబమైతే ఏకంగా ప్రాణాలే కోల్పోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా ప్రశాంత్ నడిపించిన భూ దందాల్లో లోతుగా విచారణ చేస్తే మరికొంతమంది అదృశ్యమైన వ్యక్తుల వివరాలు బయటపడే అవకాశాలున్నట్టు మాక్లూర్ ప్రజలు భావిస్తున్నారు. అయితే ప్రశాంత్ చేతిలో హత్యకు గురైన ప్రసాద్ సైతం గతంలో ఒక యువతి ఆత్మహత్య కేసులో నిందితుడు కాగా పలువురిని మోసం చేసిన కేసుల్లోనూ ముద్దాయి కావడం విశేషం.

# పార్లమెంటులో కొనసాగిన బహిష్కరణల పర్వం

- తాజాగా మరో 49మంది ఎంపిలపై వేటు
- 141కు చేరిన బహిష్కృత ఎంపిల సంఖ్య
- గందరగోళం మధ్య ఉభయ సభలు వాయిదా
- మాక్ పార్లమెంట్‌తో ప్రభుత్వాన్ని ఎండగట్టిన సభ్యులు
- మాక్ పార్లమెంట్‌పై మండిపడ్డ రాజ్యసభ ఛైర్మన్ ధన్‌కడ్
- ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్న బిజెపి




న్యూఢిల్లీ,డిసెంబర్19(అక్షరం న్యూస్

పార్లమెంట్‌లో బహిష్కరణల పర్వం కొనసాగింది. మంగళవారం మరికొంతమంది ఎంపీలు సస్పెండ్ అయ్యారు. మరోవైపు పార్లమెంట్‌లో విపక్షాల నిరసనలతో గందరగోళం నెలకొంది. ఈ నెల 13న లోక్ సభలో ఆగంతుకుల చొరబాటుకు సంబంధించి భద్రతా వైఫల్యంపై హోం మంత్రి ప్రకటన చేయాలంటూ విపక్ష ఎంపీలు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ల పర్వం కొనసాగుతోంది. మంగళవారం మరో 49 మంది ఎంపీలపై వేటు పడింది. సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారని స్పీకర్ విపక్ష ఎంపీలపై వేటు వేశారు. ఈ మేరకు సభాపతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్ కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఎంపీలు సుప్రియా సూలే, ఫరూఖ్ అబ్దుల్లా, శశిథరూర్, మనీశ్ తివారీ, కార్తి చిదంబరం, డింపుల్ యాదవ్, డానిష్ అలీ సస్పెండైన వారిలో ఉన్నారు. ఈ సమావేశాల మొత్తానికి వారిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో మంగళవారం కూడా ఉభయ సభలు స్తంభించాయి. లోక్ సభలో భద్రతా వైఫల్యం ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని, విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ సైతం ఎత్తేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. స్పీకర్ వెల్ లోకి వెళ్లి మరీ నినాదాలు చేశారు. దీంతో ఉభయసభలు వాయిదా పడ్డాయి. అటు, సస్పెన్షన్ కు గురైన ఎంపీలు అడిగిన 27 ప్రశ్నలను లోక్ సభ ప్రశ్నల జాబితా నుంచి తొలగించారు. కాగా, లోక్ సభలో గత వారం 13 మందిని, సోమవారం మరో 33 మందిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజా సంఖ్యతో కలిపి ఇప్పటి వరకూ లోక్ సభలో 95 మంది ఎంపీలపై వేటు పడింది. అటు, రాజ్యసభలోనూ ఇప్పటివరకూ 46 మంది సస్పెండ్ అయ్యారు. దీంతో ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 141 మంది విపక్ష ఎంపీలపై వేటు పడినట్లైంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 22 శుక్రవారంతో ముగియనున్నాయి. దీంతో బహిష్కృత ఎంపిలు పార్లమెంట్ బయట ధర్నా నిర్వహించారు. మాక్ పార్లమెంట్ నిర్వహించి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ నెల 13న గుర్తు తెలియని వ్యక్తి లోక్ సభలో ప్రవేశించి హల్ చల్ చేశాడు. గ్యాలరీలో నుంచి సభలోకి దూసుకొచ్చి టియర్ గ్యాస్ వదిలాడు. దీంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో భయంతో ఎంపీలు పరుగులు పెట్టారు. ఆ రోజు స్పీకర్ వెంటనే సభను వాయిదా వేశారు. జీరో అవర్ లో ఈ ఘటన జరగ్గా అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఇద్దరు ఆగంతుకులను పట్టుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో పార్లమెంట్ లో భద్రతా వైఫల్యంపై విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అయితే, ఘటనకు సంబంధించి పోలీసులు కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో దాడి తర్వాత ప్రారంభమైన సమావేశాల్లో విపక్ష సభ్యులు పార్లమెంట్ భద్రతా వైఫల్యం ఆందోళన కొనసాగిం చారు. దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలంటూ పట్టుబట్టారు. ఈ క్రమంలో ఎంపీలపై క్రమశిక్షణా చర్యలు చేపడుతూ స్పీకర్, ఛైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ సెషన్‌లో ఇప్పటివరకు మొత్తంగా 141 మంది ఎంపీలపై వేటు పడింది. పార్లమెంట్ భద్రతా వైఫల్యం అంశంపై సభలో గందరగోళం సృష్టించడంతో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సస్పెండ్ అయిన ఎంపీల్లో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అధిర్ రంజన్ చౌదరి, డీఎంకే ఎంపీలు టీఆర్ బాలు, దయానిధి మారన్, టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ తదితరులు ఉన్నారు. పార్లమెంటు చరిత్రలోనే 141 మంది ఎంపీలపై ఉభయసభల్లో సస్పెన్షన్ వేటు పడటంతో విపక్ష ఎంపీలు మంగళవారంనాడు నిరసనకు దిగారు. కొత్త పార్లమెంటు భవనం మకర్ ద్వార్ వెలుపల మెట్లపై 'మాక్ పార్లమెంటు' నిర్వహించారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ మరో అడుగు ముందుకు వేసి ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్‌పర్సన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ను అనుకరిస్తూ 'పేరడీ' చేశారు. సభ్యులు నవ్వులతో ఘొల్లుమనడం, రాహుల్ గాంధీ తన మొబైల్ కెమెరాలో దానిని షూట్ చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. మాక్ పార్లమెంటులో ఎంపీలు తనను అనుసరిస్తూ పేరడీ చేయడంపై ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ మండిపడ్డారు. ఇది సిగ్గుచేటు.. ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ

వీడియోలో కల్యాణ్ బెనర్జీ నా వెన్నెముక నిటారుగా ఉంటుంది. నేను చాలా పొడగరిని అంటూ ధన్‌ఖడ్ తరహాలో అభినయించినట్టు కనిపిస్తోంది. ఎంపీల సస్పెన్సన్ అనంతరం తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు రాజ్యసభ సమావేశం కాగానే జగ్దీప్ ధన్‌ఖడ్ పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశిస్తూ... ఛైర్మన్ పదవి, స్పీకర్ పదవి రెండింటికీ చాలా వైరుధ్యం ఉంది. రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరిపై ఒకరు విసుర్లు విసురుకోవచ్చు. కానీ, మీ పార్టీకి చెందిన ఒక సీనియర్ నేత, మరో పార్టీకి చెందిన వ్యక్తిని వీడియో తీస్తున్నారని అన్నారు.

సస్పెండైన విపక్ష ఎంపీలు జగ్దీప్ ధన్‌ఖడ్‌ను అనుసరిస్తూ చేసిన పేరడీ వీడియోను బీజేపీ షేర్ చేసింది. ఉపరాష్ట్రపతిని బెనర్జీ, రాహుల్ పరిహసించారంటూ మండిపడింది. విపక్ష ఎంపీలను ఎందుకు సస్పెండ్ చేశారని దేశం ఆశ్చర్యం వ్యక్తం చేస్తుంటే..దానికి ఈ వీడియోనే సమాధానం. ఉపరాష్ట్రపతిని తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ గేళి చేస్తున్నారు. ఇదిచూసి రాహుల్ గాంధీ చిరునవ్వులు నవ్వుతున్నారు. దీనిని బట్టే వీరు సభలో ఎంత నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతుంటారో ఎవరికి వారే ఊహించుకోవచ్చు అని ఆ ట్వీట్‌లో బీజేపీ పేర్కొంది.





# విజువల్ వండర్‌గా హను-మాన్

- మూవీ అంచనాలు పెంచేలా అద్భుతంగా ట్రైలర్

హైదరాబాద్ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

జాంబీరెడ్డి సినిమా తర్వాత తేజ సజ్జా , ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం హను-మాన్ విజువల్ వండర్‌గా ఉండనుంది. ఈ మూవీ విజువల్స్‌ను బట్టి ఇది అర్థం అవుతోంది. ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్, పాన్ వరల్డ్ సూపర్ హీరో సినిమాగా ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తోన్న ఈ చిత్రం టీజర్ ఇటీవల విడుదలవగా అద్భుతమైన స్పందన వచ్చింది. ఇందులోని విజువల్స్, గ్రాఫిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయి జాతీయ స్థాయిలో సినిమాపై హైప్ వచ్చింది. అదేవిధంగా ఇప్పటివరకు రిలీజ్ చేసిన మూడు పాటలు ఒకదాన్ని మించి మరోటి సక్సెస్ సాధించాయి. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ కూడా అద్భుతంగా ఉంది. ఇంతవరకు మనం ఏ చిత్రంలో చూడని విధంగా అద్భుతమైన గ్రాఫిక్స్, విజువల్స్‌తో మెస్మరైజ్ చేశారు. అదేవిధంగా విలన్ పాత్రధారిని కూడా హాలీవుడ్ సూపర్ హీరోస్ స్థాయిలో మేకోవర్ చేయించిన విధానం, తమ్ముడి కోసం అక్క వరలక్ష్మి అడ్డు నిలవడం వంటి కొన్ని ఆసక్తికర సన్నివేశాలతో సినిమాపై హైప్స్ భారీగా పెరిగేలా చేశారు. సంక్రాంతికి విడుదల అవుతున్న 6 పెద్ద సినిమాలతో పోటీగా వస్తున్న ఈ హనుమాన్ చిత్రమే ఖచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని ట్రైలర్‌ను చూస్తూంటేనే అర్థమవుతుంది. సంక్రాంతికి విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఇటీవలే ప్రారంభించగా మంగళవారం ఉదయం 3 నిమిషాల 28 సెకండ్స్ నిడివితో థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేశారు. తేజ సజ్జా సరసన అమృత అయ్యర్ కథానాయికగా, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్‌గా చేస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం అందించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు.హను-మాన్ సినిమాను జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ సినిమాగా విడుదల చేస్తున్నారు. ఇప్పుడు ఈ వార్తే మన దేశ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే విడుదలైన టీజర్,మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. పవర్‌ఫుల్ డైలాగ్స్.. అద్భుతమైన విజువల్స్‌తో ట్రైలర్ అదిరిపోయింది. క్వాలిటీ విషయంలో ప్రశాంత్ వర్మ ఎక్కడా రాజీ పడనట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. 'యతో ధర్మ స్తతో హనుమ..యతో హనుమ..స్తతో జయ'అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభం అవుతుంది. పల్లెటూరిలో ఉండే హీరోకి ఒక స్పెషల్ పవర్ ఉండడం.. విలన్(వినయ్ రాయ్) ఆ పవర్ కోసం ప్రయోగాలు చేయడం.. హీరో గురించి తెలిసి అతన్ని చంపేందుకు ప్రయత్నిస్తే హనుమంతుడు ఎలా కాపాడాడు? అసలు హీరోకి ఉన్న స్పెషల్ పవర్ ఏంటి? మామూలు వ్యక్తికి ఆ పవర్స్ ఎలా వచ్చాయి? రాక్షససంహారం చేయడానికి హనుమంతుడు ఏం చేశాడు? అనేది ఈ సినిమా కథ అని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. 'పోలేరమ్మ మీద ఒట్టు..నా తమ్ముడి మీద చేతులు పడితే ఒక్కొక్కరికి టెంకాయలు పగిలిపోతాయి' అని వరలక్ష్మి శరత్ కుమార్ చేస్గ్నే ÷ట్ సీన్ ట్రైలర్‌కి స్పెషల్ అట్రాక్షన్. 'నీకు కనబడుతుంది ఒకడి ఉన్మాదం మాత్రమే కానీ దాని వెనుక ఒక ఉపద్రవం దాగిఉంది', 'కలియుగంలో ధర్మంకోసం పోరాటే ప్రతి ఒక్కరి వెంట ఉన్నాడు.. నీ వెంటా ఉన్నాడు..మానవాళి మనుగడను కాపాడుకోవడం కోసం నీ రాక అనివార్యం హనుమా' లాంటి డైగాల్స్‌తో ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది.

# నుస్తులాపూర్‌కు అయోధ్య రాముల వారి అక్షింతలు





"శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో భవ్యమైన శ్రీ రామ మందిర నిర్మాణ పనులు పూర్తి అయి వచ్చేనెల 22వ తేదీ రోజున ప్రణప్రతిష్ట కార్యక్రమం ద్వారా దేశ ప్రజలందరికీ రాములవారి దర్శనం అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో రాములవారి పదాల చెంత పూజ కార్యక్రమాల ద్వారా వచ్చిన అక్షింతలు అయోధ్య నుండి తిమ్మాపూర్ ఖండ కేంద్రనికి(నుస్తులపూర్ గ్రామాము) మంగళవారం ఉదయం 9.30 తీసుకువచ్చారు. కార్యక్రమంలో నిధి సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సంచలన సమితి సభ్యులు,ఖండ పరిధిలోని(తిమ్మాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం మండలాలు) వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు,వివిధ క్షేత్రాల బాధ్యులు,మహిళలు మరియు హిందూ బంధువులు పాల్గొన్నారు.

మొలుగూరి రమేశ్ జర్నలిస్టు

# సేంద్రియ, సహజ వ్యవసాయంలో రైతులకు ఇస్తున్న ప్రోత్సహాలేమిటీ ?

- ఏదైనా కొత్త విధానం రూపొందించారా ?
- సేంద్రియ, సహజ వ్యవసాయంపై లోక్ సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి లిఖిత పూర్వక ప్రశ్న ...

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

న్యూఢిల్లీ / హైదరాబాద్ / దేశంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు క్రమంగా డిమాండ్ పెరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని, సహజ వ్యవసాయాన్ని ఏ విధంగా ప్రోత్సహిస్తుందని రాష్ట్రాల వారీగా వివరాలు తెలియజేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. లోక్ సభలో మంగళవారం ఎంపీ నామ ఈ విషయమై లికితపూర్వకంగా కేంద్రానికి ప్రశ్నలు సంధించారు. సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన వివరాలను రాష్ట్రం, యూటీల వారీగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఇందుకు సంబంధించి గత మూడు సంవత్సరాలలో మంజూరు చేయబడిన, వినియోగించబడిన నిధుల వివరాలను వెల్లడించాలని కోరారు. దేశంలో సహజ వ్యవసాయం అభివృద్ధికి తీసుకున్న చర్యలతో పాటు సహజ వ్యవసాయంలో నిమగ్నమైన రైతులకు ఇస్తున్న ప్రోత్సాహకాలను వివరించాలని కోరారు. సహజ వ్యవసాయంలో నిమగ్నమైన రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏవిధమైన తీసుకున్న చర్యలు తీసుకున్నదని అన్నారు.




సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏదైనా కొత్త విధానాన్ని రూపొందించిందా ? అని నిలదీశారు. అదే నిజమైతే ఈ విధానాన్ని అమలు చేయడానికి ప్రతిపాదించిన కాల వ్యవధి, రైతులకు ఏ విధంగా ప్రయోజనకరంగా ఉంటుందో తెలియజేయాలని నామ కేంద్రాన్ని కోరారు. అయితే రాష్ట్రాల వారీగా సమాచారం అడిగినా ఇవ్వకపోవడం పట్ల నామ అసంతృప్తి వ్యక్తం చేశారు.కేంద్రమంత్రి సమాధానం..ఈ విషయమై కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖా మంత్రి అర్జున్ ముండా సమాధానం ఇస్తూ సేంద్రియ వ్యవసాయ%శీ%, ఉత్పత్తుల్లో భారత దేశం గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నదని చెప్పారు. గ్లోబల్ మార్కెట్ లో సేంద్రియ వ్యవసాయానికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా 2001లో థర్డ్ పార్టీ సర్టిఫికేషన్ నేషనల్ ప్రోగ్రాం ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్ ( ఎన్పిఒపి ) పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పరంపరగత్ కృషి వికాస్ యోజన ( పికెవివై ) , మిషన్ ఆర్గానిక్ వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ ఫర్ నార్త్ ఈస్టర్న్ రీజియన్ పథకాల ద్వారా ప్రభుత్వం 2015-16 నుండి దేశంలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఈశాన్య (ఎన్ఈ ) రాష్ట్రాలు కాకుండా ఇతర అన్ని రాష్ట్రాల్లో పికెవిపి పథకాన్ని అమలు చేయబడుతోందన్నారు. అయితే మిషన్ ఆర్గానిక్ వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ ఫర్ నార్త్ ఈస్టర్న్ రీజియన్ పథకాన్ని నార్త్ ఈస్టన్ రాష్ట్రాల్లో ప్రత్యేకంగా అమలు చేయబడుతోందని పేర్కొన్నారు. ఈ రెండు పథకాలు సేంద్రీయ వ్యవసాయంలో నిమగ్నమైన రైతులకు ఎండ్-టు-ఎండ్ మద్దతుగా నిలిచాయన్నారు. ఉత్పత్తి నుండి ప్రాసెసింగ్, ధృవీకరణ , మార్కెటింగ్, పంట అనంతర నిర్వహణ వరకు రైతును ప్రోత్సహి%శీ% చినట్లు చెప్పారు. శిక్షణ , సామర్థ్య పెంపు పథకంలో అంతర్భాగం అన్నారు. సేంద్రియ ఎరువులు, ఎరువులను ఉత్పత్తి చేయడానికి, వాడడానికి రైతులకు ఇన్సెంటీవ్‌లు ఇందులో అంతర్నిర్మితంగా ఉంటాయని చెప్పారు. పీకేవివై పథకం ఉప పథకమైన భారతీయ ప్రకృతిక్ క్రిస్ పద్ధతి పథకం ( బీపీకేపీ) కింద 2019 -2020 నుంచి సహజ వ్యవసాయం కోసం విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని వివిధ పథకాల గురించి కేంద్ర మంత్రి అర్జున్ ముండా తెలిపారు.

# తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిమోనియా వ్యాధిపై అవగాహన..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలలో వచ్చే నిమోనియా వ్యాధి గురించి అవగాహన కార్యక్రమాలు అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నది. బాల్యం ప్రశాంతంగా ఊపిరి తీసుకోవాలంటే న్యుమోనియా లక్షణాలను వెంటనే గుర్తించడంఅప్పుడే పుట్టిన బిడ్డల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఈ శీతాకాలంలో ఎక్కువగా నిమోనియా వ్యాధి వచ్చే అవకాశం ఉన్నది ఈ వ్యాధి లక్షణాలు ఎక్కువసార్లు వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకున్నప్పుడు జాతి లోపలికి పోవడం, బిడ్డ పాలు తాగలేక పోవడం ,జలుబు జ్వరం రావడం, బిడ్డ ఊపిరి తీసుకున్న సమయంలో గురక రావటం మొదలైన లక్షణాలతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు నిమోనియా

వ్యాధికి గురి అయ్యే ప్రమాదం ఉన్నదిఈ వ్యాధి నుండి రక్షించుకోవడానికి బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు త్రాగించటం, పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే త్రాగించడం, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వడం, బిడ్డలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించటం, శిశువులు చలి బారిన పడకుండా ఉండటం కోసం ఉన్ని దుస్తులను



వాడటం, వంటకి కట్టెల పొయ్యిలు కాకుండా గ్యాస్ స్టవ్ లను వాడటం మొదలైన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల బిడ్డలలో ఈ నిమోనియా వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చు. ఎవరైనా చిన్నపిల్లలు ఈ వ్యాధితో బాధపడుతున్నారు లేదో తెలుసుకోవడం కోసం ఆశా కార్యకర్తలు ఏఎన్ఎమ్స్ ప్రతి ఇంటికి వెళ్లి ఐదు సంవత్సరాలలో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాలు మరియు ఆరోగ్య విద్యను అందజేస్తున్నారు. ఎవరైనా పిల్లలు నిమోనియాతో బాధపడుతూ ఉంటే వెంటనే వారికి ప్రథమ చికిత్సను అందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు భాస్కర్ , పెద్ద పుల్లయ్య ,మేరమ్మ భద్రమ్మ , వసంత కుమారి మరియు పల్లెదవ ఖానా వైద్యులు , ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఎన్ఆర్ఐ ప్రతినిధులు..





- మే 24 నుంచి 26 వరకు అమెరికాలో జరిగే తెలంగాణ అమెరికా తెలుగు సంఘం మహాసభలకు రావాలని ఇన్విటేషన్...
- ఈ నెల 23న రవీంద్రభారతిలో జరిగే సేవ డేస్ కార్యక్రమానికి ఆహ్వానము...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిఈనెల 23న నా యి ం ం ( తి ం రవీంద్రభారతిలోతెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సేవ డేస్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ ఆ సంఘం అధ్యక్షులు వంశీ రెడ్డి, ప్రతినిధులు మలిపెద్ది నవీన్, కవితా రెడ్డి,సురేష్ రెడ్డి,గణేష్, జ్యోతిరెడ్డి, మనోజ్ రెడ్డి, దుర్గాప్రసాద్, మనోహర్ తదితరులు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి ఆహ్వానించారు. డిసెంబర్ 10 నుంచి ఈనెల 23 వరకు రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల గురించి వారు డిప్యూటీ సీఎంకు వివరించారు. వరంగల్ లో 38 కంపెనీల సహకారంతో జాబ్ మేళా నిర్వహించగా 16,000 మంది హాజరయ్యారని ఇందులో 1500 మంది నిరుద్యోగులను ఎంపిక చేసామని చెప్పారు.అదే విధంగా 2024 మే 24 నుంచి 26 వరకు అమెరికాలోని వాషింగ్టన్ లో నిర్వహించే తెలంగాణ అమెరికా తెలుగు సంఘం మహాసభలకు కూడా రావాలని విజ్ఞప్తి చేశారు.

# డంకీ వర్సెస్ సలార్

**ప్రీ రిలీజ్ బిజినెస్‌లో పోటాపోటీ**

హైదరాబాద్ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

రెండు ప్యాన్ ఇండియా చిత్రాలు ఒకేసారి బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తే.. ఒక్కొక్కసారి రెండిటికీ సరిపడా కలెక్షన్స్ రాలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ప్యాన్ ఇండియా చిత్రాలకు కనీసం రెండు వారాల గ్యాప్ ఉండేలా చూసుకుంటున్నారు. కానీ 'డంకీ', 'సలార్' విషయంలో అలా జరగడం లేదు. కేవలం ఒకే రోజు గ్యాప్‌లో ఈ రెండు సినిమాలు థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. దీంతో 'సలార్ వర్సెస్ డంకీ' పోటీ మొదలయ్యింది. అందుకే వీటి ప్రీ రిలీజ్ బిజినెస్‌పై ఫ్యాన్స్ దృష్టిపెట్టారు. ఇండియాలో మాత్రమే కాదు.. ఓవర్సీస్‌లో కూడా 'సలార్ వర్సెస్ డంకీ' పోటీ నడుస్తోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన 'సలార్', రాజ్‌కుమారీ హిరానీ దర్శకత్వంలో షారుఖ్ ఖాన్ నటించిన 'డంకీ'.. ఈ రెండిటిపై మూవీ లవర్స్‌లో భారీ అంచనాలే ఉన్నాయి. 'సలార్'కంటే ఒకరోజు ముందే 'డంకీ' విడుదల అవుతుంది. అంటే 'సలార్'కంటే 'డంకీ'నే ఎక్కువ రిస్క్ తీసుకోనుంది. ఒకవేళ ముందు విడుదలయిన సినిమా కాస్త నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా.. ప్రేక్షకులు వెంటనే 'సలార్'కు షిఫ్ట్ అయిపోతారు. ప్రస్తుతం ఇండియాలోని ప్రీ రిలీజ్ బిజినెస్ విషయంలో ఏ సినిమా లెక్కలు ఎంత అనే వివరాలు బయటికొచ్చాయి. ఇండియాలో ఫేమస్ స్క్రీన్స్ అయిన పీవీఆర్, ఐనాక్స్, సినీపొలీస్‌లలో ఎన్ని టికెట్స్ బుక్ అయ్యాయి. వాటి వల్ల ఎన్ని కలెక్షన్స్ వచ్చాయి అనే వివరాలు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నాయి. 'డంకీ' విషయానికొస్తే.. రూ.2.22 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609